


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 7 | డిసెంబర్ | 2025 | పేజీలు : 22





# నయా ట్రెండ్

### సోషల్ మీడియాను ప్రచారస్త్రంగా ఉపయోగించుకుంటున్న అభ్యర్థులు

### వాట్సాప్ గ్రూపులు, ఫేస్ బుక్, ఇన్ స్టాలో పోస్టులు

### బల్క్ పోస్టింగ్ లతో దూసుకుపోతున్న అనుచర గణం

### ఎన్నికల వేళ పోటా పోటీగా పోస్టింగ్ లు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, డిసెంబర్ 6, మేజర్ న్యూస్: పల్లె ఎన్నికల్లో అభ్యర్థులు నయా ట్రెండ్ ఫాలో అవుతున్నారు. గెలుపే లక్ష్యంగా అభ్యర్థులు సోషల్ మీడియా ను ప్రచారస్త్రంగా ఉపయోగించుకుం టు ప్రచారంలో దూసుకెళ్లు తున్నారు. ఓటర్ల లో ఎక్కువ మందికి స్మార్ట్ ఫోన్ లు ఉన్నాయి. ఈ విషయాన్ని గుర్తించిన పోటీ చేసే అభ్యర్థులు తమ ను గెలిపిస్తే మిగతా 2లో..

## మూడు జిల్లాల న్యాయ సమీక్ష సమావేశం


### ముఖ్యఅతిథిగా పాల్గొన్న హైకోర్టు జస్టిస్ ఈవి. వేణుగోపాల్




2 లో

## మైసమ్మ చెరువులో పడి విద్యార్థి గల్లంతు

### మృతదేహం కోసం గాలింపు



2 లో

### అంబేడ్కర్ ఆశయ సాధనకు

## ప్రజా ప్రభుత్వం కృషి

సామాజిక తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వ అడుగులు

మంత్రి కొండా సురేఖ

బాబాసాహెబ్ వర్ధంతి సందర్భంగా కాశిబుగ్గలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మంత్రి



2 లో



## నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలి

మేడారం సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

### గ్రామపంచాయతీ ఎన్నికలను

## సజావుగా నిర్వహించాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



7 లో



## నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలి

తాడ్వాయి డిసెంబర్ 06మేజర్ న్యూస్ సూర్య : మేడారం సమ్మక్క సారలమ్మ గద్దల పునరుద్ధరణ, జాతర అభివృద్ధి పనులను, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. శనివారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం సమ్మక్క సారలమ్మ దేవాలయ గద్దెల పునరుద్ధరణ అభివృద్ధి పనులను, దేవాలయ ప్రాంగణంలోని పగిడిద్దరాజు గోవిందరాజుల గద్దెల రాతి నిర్మాణాలను,ఆలయ ప్రాంగణ ఫ్లోరింగ్ పనులను,ప్రధాన ద్వారానికి సంబంధించిన భారీ రాతి స్తంభాలను వాటి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్ణీత గడువులోపు పనులను పూర్తి చేయాలని, అవసరం అయితే అదనపు సిబ్బందిని, యంత్రాలను ఉపయోగించి పనులల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. జాతర సమయంలో కోట్లాది మంది భక్తులు వనదేవతలను దర్శించుకోవడం కోసం వస్తూ ఉంటారని, దర్శనానికి పంపే సమయం లో క్యూలైన్స్ అతి ముఖ్యమని, క్యూ లైన్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పనులను పూర్తిచేయాలని ఆదేశించారుజాతర సమీపిస్తున్న నేపథ్యంలో రహదారుల నిర్మాణం పనులలో వేగం పెంచాలని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్దేశించిన గడువులోపు అన్ని పనులను పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి, పి ఆర్ ఇంజనీరింగ్ అధికారులు, గుత్తేదారులు, పి ఆర్ డి ఈ ధర్మేందర్,ఆర్ అండ్ డిఇ వెంకటనారాయణ,డిప్యూటీ తాసిల్దార్ సురేష్ బాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మూడు జిల్లాల న్యాయ సమీక్ష సమావేశం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న హైకోర్టు జస్టిస్ ఈవి. వేణుగోపాల్

ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 6 (మేజర్ న్యూస్): ములుగు జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాల న్యాయ సమీక్ష సమావేశం శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హైకోర్టు న్యాయమూర్తి ఈవి వేణుగోపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లాల్లో పెండింగ్లో ఉన్నటువంటి సివిల్ క్రిమినల్ కేసులు, ఇతర కేసులకు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. న్యాయ పరిపాలన విషయాలను ఈ కార్యక్రమంలో చర్చించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ వి పి సూర్య చంద్రకళ, భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ రమేష్ బాబు, మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ, ఇతర న్యాయమూర్తులు పాల్గొన్నారు.

## మైసమ్మ చెరువులో పడి విద్యార్థి గల్లంతు

### మృతదేహం కోసం గాలింపు



మహబూబాబాద్ డిసెంబర్ 06మేజర్ న్యూస్ (సూర్య): మైసమ్మ చెరువులో పడి పాలిటెక్నిక్ విద్యార్థి గల్లం తైన సంఘటన శనివారం మున్సిపాలిటీ పరిధిలోని అనంతాద్రి దేవాలయం సమీపంలో చోటుచేసు కుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మున్సిపాలిటీ పరిధిలోని ఆనంతాద్రి దేవాలయంలో సమీపంలో ఉన్న మైసమ్మ చెరువులో పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం చదువుతున్న భూక్య సాయి కిరణ్ 17 గల్లంతయ్యారు.కేసముద్రం లో 8మంది పాలిటెక్నిక్ విద్యార్థులు వేంకటేశ్వర స్వామి దేవాలయానికి వచ్చారు.పక్కనే ఉన్న మైసమ్మ చెరువులో స్థానం చేసేందుకు ముగ్గురు విద్యార్థులు చెరువులోకి దిగారు వీరిలో ఒకే సాయికిరణ్ గల్లంతయ్యారు. మృతదేహం కోసం ఎస్ డి ఆర్ ఎఫ్,రూరల్ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

# బిఆర్ఎస్ అభ్యర్థికి మద్దతు ప్రకటించిన బిజెపి అభ్యర్థి



జఫర్ ఘడ్, డిసెంబర్ 6 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని తిమపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేస్తున్న మండల చైతన్యకు మద్దతుగా భారతీయ జనతా పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మోడం ప్రియాంక అరవింద్ పోటీ నుంచి విరమించుకొని భారత రాష్ట్ర సమితి బలపరిచిన బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చైతన్యకు మద్దతుగా ప్రచారం చేస్తున్నట్లుగా శనివారం ప్రకటించారు. బారాస మండల ఇన్చార్జి మహేందర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి సభ్యుడు మారపాక రవి ఆధ్వర్యంలో ప్రకటించారు కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి చైతన్య మల్లేష్ మాజీ సర్పంచి బద్ద రాజయ్య పార్టీ నాయకులు నాగరాజు శ్రీనివాస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నయా ట్రెండ్

మొదటి పేజీ తరువాయి..

చేసే పనులు, అభివృద్ధి పనులు వగైరా వంటివి బల్క్ పోస్టింగ్ ల రూపంలో పంపిస్తు సోషల్ మీడియాను వాడుకుంటున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. అంతేకాకుండా అభ్యర్థుల బంధు గణం, అనుచరగణం తమ వద్ద ఉన్న సెల్ ఫోన్ల నంబర్ల తో కమ్యూనిటీ గ్రూపులు ఏర్పాటు చేస్తున్నారు. దీంతో పాటు గ్రామ స్థాయి , వార్డు స్థాయి, కుల సంఘాలు, యువజన సంఘాలు, పరపతి సంఘాలు, మహిళా లు ఇలా పలు రకాల వాట్సాప్ గ్రూపులు దీంతో పాటు బ్రాడ్ కాస్ట్ గ్రూపులకు ఒకే సారి మెసేజ్ లు పంపిస్తున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి.తమ గుర్తును వాట్సాప్ గ్రూపుల్లో పోస్ట్ చేస్తున్నారు. విస్తృతంగా పాటలు, వీడియోలతో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఒకరికి మించి ఒకరు అన్నట్లుగా పల్లెల్లో ఎన్నికలతో వాట్సాప్ గ్రూపులు నిండిపోతున్నాయి. తమ స్టేటస్ లోనూ మద్దుతు ఇవ్వాలని కోరుతున్నారు. అంతేకాకుండా బల్క్ పోస్టింగ్ లతో అనుచరగ ణం దూసుకు పోతుంది. అయితే మూడు విడతలో జరగాల్సిన పంచాయతీల్లో నామి నేషన్ల ప్రక్రియ ముగిసింది. మొదటి విడతకు సంబంధించి అభ్యర్థులు ఎవరో తేలిపో యింది. ఇప్పటికే వారు తమ గుర్తులతో ప్రచారంతో దూసుకెళ్లుతున్నారు. రెండో విడత ఎన్నికల జరిగే పంచాయతీ ల్లో విత్ డ్రా ప్రక్రియ ముగియడంతో అభ్యర్థులు ఎవ రో తెలిపోవడమే కాకుండా అభ్యర్థులకు గుర్తులు కూడా కేటాయించారు. మూడో విడతకు సం బంధించి అభ్యర్థులెవరో తేలిపోనున్నారు. తుదిగా బరిలో నిలిచిన అభ్యర్థులు తెలిస్తే ప్రచారం ముమ్మరం చేసే అవకాశం ఉంది ఈ నెల 11, 14, 17 తేదిల్లో పోలింగ్ జరుగనుంది.

### స్మార్ట్ గా ప్రచారం...

అభ్యర్థులు తమ బలాబలాలతో పాటు ప్రత్యర్థుల బలహీనతలను తమ అనుచరగణం తో ప్రచార మాధ్యమాల ద్వారా ఓటర్లకు చేరవేస్తున్నారు. సమయం తక్కువగా ఉండడం తో సోషల్ మీడియా ను విస్తృతంగా వినియోగించుకుంటున్నారు. ఇందుకోసం తమ కుటుంబీకులకు, తమ అనుచరగణంకు ప్రచార బాధ్యతలు అప్పగిస్తున్నారు.తాము పోటీ చేసే ఓటర్ల సెల్ ఫోన్ నెంబర్లు సేకరించారు. వారిని కలుసుకోవడమే కాకుండా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటున్నారు. ఈ గ్రూపులో ఎన్నికల విజ్ఞాపనలు కుప్పలుగా ముంచెత్తుతున్నాయి. సోషల్ మీడియా లో ప్రచారం ద్వారా అభ్యర్థులకు పైసా కూడా ఖర్చు లేదు. ప్రతి ఒక్కరూ నెట్ కనెక్షన్ కలిగి ఉన్న వారే కాకుండా అభ్యర్థులు తమకు గుర్తు కేటాయించిన పోస్టర్లను తయారు చేయించుకోవడానికి డిజైనర్ల ను ఆశ్రయిస్తున్నారు. వాటిని గ్రూపులో పోస్ట్ చేస్తున్నారు. తాము గెలిస్తే ఏం అభివృద్ధి చేయాలనుకుంటున్నారో ఓటర్లకు వివరించేందుకు ప్రయత్నిస్తున్నారు. వీటి ద్వారా ఓటర్ల ను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. పార్టీల మద్దతు దారులు, స్వతంత్ర అభ్యర్థులు కూడా సోషల్ వేదికగా ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు.

# అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రజా ప్రభుత్వం కృషి

వరంగల్, డిసెంబర్ 6, మేజర్ న్యూస్ సూర్య: భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని , సామాజిక తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. శనివారం బాబాసాహెబ్ వర్ధంతి సందర్భంగా కాశిబుగ్గలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితో సామాజిక న్యాయం, విద్యా, ఉద్యోగ అవకాశం, సమాన హక్కులు అందరికీ చేరేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. యువత అంబేద్కర్ ఆలోచనలను తెలుసుకుని, ఆయన చూపించిన విద్యాసాధన మార్గాన్ని అనుసరించి ముందుకు సాగాలని





పేర్కొన్నారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించి ప్రతి పౌరుడికి అధికారం, హక్కులు కలిగేలా చేసిన మహానుభావుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన చూపించిన మార్గం తమ ప్రభుత్వం అనుసరిస్తుందన్నారు. పేద, బలహీన వర్గాల అభివృద్ధే తమ లక్ష్యమన్నారు. ప్రతి ఇంటికి విద్య, ఆరోగ్యం, ఉపాధి అందేలా కృషి చేస్తామన్నారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు నిజమైన నివాళి అని మంత్రి తెలిపారు. భారత రాజ్యాంగ శిల్పిగా, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు పోరాడిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలు అపారమని అన్నారు. సమాజంలో విద్యా, అవగాహన, హక్కుల గురించి ప్రజలకు అంబేద్కర్ అందించిన ప్రేరణ నేటికీ మార్గదర్శకమని తెలిపారు. బలహీన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం సంకల్పబద్ధంగా పనిచేస్తుందన్నారు. అంబేద్కర్ కలలుగన్న సమాన సమాజ నిర్మాణం దిశగా అడుగులు వేస్తున్నామని మంత్రి సురేఖ తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# వరంగల్ జిల్లా పోలీస్ కమిషనర్ ను కలిసిన ములుగు జిల్లా ఎస్పి, ఓఎస్డి



ములుగు క్రైమ్, డిసెంబర్ 06:(మేజర్ న్యూస్ సూర్య):ములుగు జిల్లా ఎస్ పి సుధీర్ రామనాథ్ కేకన్ ఐ పి ఎస్ వరంగల్ సిటీ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్ ఐ పి ఎస్ ను వరంగల్ కమిషనర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రెండు జిల్లాల మధ్య పోలీసింగ్ సమన్వయం,



### మహా మేడారం జాతరను కలిసికట్టుగా విజయవంతం చేద్దాం
### వరంగల్ సిటీ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఐ పి ఎస్
### ములుగు ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకన్



న్యాయ, శాంతి వ్యవస్థల బలోపేతం, నేరాలు నివారణ చర్యలు, ప్రధాన అపరేషన్ల సమయంలో సమన్వయంతో పనిచేయడం తీసుకోవాల్సిన జాగ్రత్తలు భద్రతా వంటి అంశాలపై చర్చ జరిగింది. ముఖ్యంగా వచ్చే నెలలో జరుగు మేడారం జాతర ఏర్పాట్లు పోలిసింగ్ ట్రాఫిక్ నిర్వహణ వంటి కీలక అంశాలపై చర్చించారు. మేడారం జాతర విజయవంతం అయ్యేలా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు ఎస్ పి తెలియచేసారు.సైబర్ నేరాలు అన్ని వర్గాల ప్రజలకు అవగాహనా కార్యక్రమాలు, కమ్యూనిటీ పోలీసింగ్, టెక్నాలజీ ఆధారిత దర్యాప్తు పద్ధతులు, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఆపరేషనల్ సామర్థ్యాన్ని పెంపొందించడం వంటి విషయాలపై చర్చ జరిగింది.ములుగు జిల్లా పోలీస్ విభాగం చేపడుతున్న ప్రజాహిత కార్యక్రమాలు, చురుకైన పోలీసింగ్ ను కమీషనర్ సన్ప్రీత్ సింగ్ ఐ పి ఎస్ అభినందించారు. ప్రజా భద్రత, నేర నియంత్రణ, సమర్థవంతమైన పోలీస్ సేవల కోసం ఇరు జిల్లాల మధ్య పరస్పర సహకారం ఉండాలని అభిప్రాయపడ్డారు.

## జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమలు

### ఏకగ్రీవ గ్రామాల్లోనూ ఎన్నికల కోడ్ అమలు
### జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, డిసెంబర్ 6, మేజర్ న్యూస్ : జిల్లాలో గ్రామపం చాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం తెలిపారు. మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వ హిస్తున్నందున, చివరి దశ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు. ఏకగ్రీవ గ్రామ పంచా యతీల్లోను ఎన్నికల కోడ్ యథాతదంగా అమల్లోనే ఉంటుందన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చివరి దశ ఎన్నికల ప్రక్రియ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటున్నందున ఎవరూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించవద్దని, ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికలు చివరి దశ పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ ను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించకుండా ఉండేలా ఎన్నికల విధులను నిర్వర్తిస్తున్న అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని, చివరి దశ ఫలితాలు వెలువడే వరకు ఎన్నికల కోడ్ ను పక్కాగా అమలు చేయాలని తెలిపారు. ఈనెల 11, 14, 17 తేదీల్లో జిల్లాలోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

# ఓటు అడిగే హక్కు ఒక కాంగ్రెస్ పార్టీకే ఉంది

### కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలి
### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



పరకాల, డిసెంబర్ 6, మేజర్ న్యూస్ సూర్య: ఓటు అడిగే హక్కు ఒక కాంగ్రెస్ పార్టీకే ఉందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని ఆర్ ఆర్ గార్డెన్ లో నిర్వహించిన పరకాల మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్ స్థాయి నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు, పార్టీ ముఖ్య నాయకులతో స్థానిక సంస్థల ఎన్నికల సమావేశాన్ని పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా బిజెపి, బిఆర్ఎస్ నాయకులు



ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐక్యమత్యంతో కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని అన్నారు. పరకాల మండలం లోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల జాబితాను తెలిపారు. పాత కొత్త తేడా లేకుండా సమన్వయంతో కలిసికట్టుగా పనిచేస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ఓటు అడిగే హక్కు ఒక కాంగ్రెస్ పార్టీకే ఉందని, గత రెండు సంవత్సరాలుగా మనం చేసిన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రచార అస్త్రాలుగా ఉపయోగించుకొని ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించాలన్నారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై నమ్మకం కలిగిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై దిశ నిర్దేశం చేశారు.



### ఎన్నికల సంఘం మార్గదర్శకాలను

# తప్పక పాటించాలి

## ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్



ములుగు, సూర్య ప్రతినిధి డిసెంబర్ 6 (మేజర్ న్యూస్): గ్రామపంచాయతీ ఎన్నికలలో పాల్గొని సర్పంచ్ ఉప సర్పంచ్ అభ్యర్థులు ఎన్నికల సంఘం సూచనలను తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ప్రకటనలో తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 5 వేల మందికి పైగా జనాభా ఉన్న గ్రామ పంచాయతీలు, అలాగే 5 వేల కంటే తక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీలకు పోటీ చేయు సర్పంచ్, ఉపసర్పంచ్ పదవులకు అభ్యర్థుల గరిష్ఠ ఖర్చు పరిమితులపై రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలు అందిన విషయాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి వచ్చిన మార్గదర్శకాల ప్రకారం, గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఖర్చు పరిమితులను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పదవి గరిష్ఠ ఖర్చు పరిమితి. 2011 జనాభా లెక్కల ప్రకారం 5 వేల మందికి పైగా జనాభా కలిగిన గ్రామ పంచాయతీ సర్పంచ్ 2,50,000, 5 వేల లోపు జనాభా ఉన్న గ్రామ పంచాయతీ సర్పంచ్ 1,50,000, 5 వేల మందికి పైగా జనాభా కలిగిన గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ 50,000, 5 వేల లోపు జనాభా ఉన్న గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ 30,000 ఎన్నికల నిబంధన ప్రకారం ఖర్చు పెట్టే అవకాశం ఉందన్నారు. జిల్లాలో జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థులు ఎన్నికల ఖర్చుల పుస్తకాలను సక్రమంగా నిర్వహించాలని, నిర్ణయించిన పరిమితులకు లోబడి ఖర్చు చేయాలని, ఎన్నికల నియమాలు ఉల్లంఘన చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి హెచ్చరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఖర్చుల పరిశీలన సంబంధిత పత్రాలు సమర్పణపై సంబంధిత రిటర్నింగ్ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. గ్రామస్థాయిలో ఎన్నికలు పారదర్శకంగా, నిష్పాక్షికంగా, శాంతియుతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని కలెక్టర్ ప్రకటనలో కోరారు.

## ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించిన కలెక్టర్



రాయపర్తి, డిసెంబర్ 6(మేజర్ న్యూస్ సూర్య):మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తెలంగాణ రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సత్యశారదా సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సత్యశారద మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో స్థానిక ఎన్నికలు జరుగుటకు ప్రిసైడింగ్ అధికారులు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో రామ్ రెడ్డి,తహసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో కిషన్,ఖీఖీ లు సుధీర్ బాబు, నాగేశ్వరరావు, పరమేశ్వర్, ఆచార్యులు,పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల నివేదికలు త్వరగా సమర్పించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

## ఐనవోలు, పంథిని క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్, వార్డు స్థానాల ఉపసంహరణ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

ఐనవోలు, డిసెంబర్ 6, మేజర్ న్యూస్ సూర్య: ఎన్నికలకు సంబంధించిన నివేదికలు త్వరగా సమర్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఎంపీడీవో, రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండలంలోని ఐనవోలు, పంథిని క్లస్టర్ గ్రామ పంచాయతీ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. క్లస్టర్ గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్, వార్డు స్థానాల





ఉపసంహరణ ప్రక్రియను పరిశీలించారు.ఐనవోలు క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఐనవోలు, పున్నేలు, ఒంటిమామిడిపల్లి, ఉడతగూడెం గ్రామాలు, పంథిని క్లస్టర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంథిని, కక్కిరాలపల్లి, పెరుమాండ్ల గూడెం గ్రామాలకు సంబంధించి సర్పంచ్, వార్డు స్థానాలకు ఏకగ్రీవమైన వివరాలను ఎంపీడీవో నర్మద, రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనల మేరకు ఎన్నికల ప్రక్రియ జరగాలని అన్నారు. విత్ డ్రా అయ్యాయని, ఎన్ని ఏకగ్రీవమయ్యాయని, అభ్యర్థుల నుండి నామినేషన్ల ఉపసంహరణ ఎలా తీసుకుంటున్నారని, ఫారం 9 ఎలా ప్రిపేర్ చేస్తారని, ఏమైనా ఏకగ్రీవాలు అవుతున్నాయా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన నివేదికలు ఆలస్యం చేయకుండా త్వరగా పంపాలన్నారు. నామినేషన్లు ఉపసంహరించుకున్న అభ్యర్థుల వివరాలను రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నర్మదా, తహసిల్దార్ విక్రమ్ కుమార్, ఎంపీఓ రఘుపతి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలి

## ఎన్నికల పరిశీలకులు రవి కిరణ్

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





జనగామ జిల్లా సూర్యప్రతినిధి, డిసెంబర్ 6 ,మేజర్ న్యూస్ సూర్య: గ్రామ పంచాయతి సర్పంచ్, వార్డు సభ్యుల సాధారణ ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణం లో , నిస్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని ఎన్నికల పరిశీలకులు రవి కిరణ్ , జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మైక్రో అబ్జర్వర్ల కు సూచించారు శనివారం కలెక్టరేట్ లో మైక్రో అబ్సర్వర్ లకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని జనరల్ అబ్జర్వర్ రవి కిరణ్, స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్≈ హాజరై మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్≈ పలు సూచనలు చేశారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడం లో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని, నైతికంగా వ్యవహారిస్తూ ఎలాంటి పక్షపాతం లేకుండా వ్యవహరించాలని సూచించారు. మైక్రో అబ్జర్వర్లు తమ చెక్లిస్ట్లో ప్రతి అంశంపై అవును, కాదు గా నమోదు చేసి, గమనించిన లోపాలు లేదా సంఘటనలను ప్రత్యేక రిపోర్ట్లో పొందుపరచాలన్నారు.పోలింగ్ స్టేషన్లో బ్యాలెట్ బాక్సు్ను సరైన విధంగా ఫిక్స్ చేయాలని , ఎంట్రీ పాస్ సిస్టమ్ను కచ్చితంగా అమలు చేయలన్నారు. ఓటరు గుర్తింపు రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చేయాలన్నారు. ఇండెలిబుల్ ఇంక్ సరైన విధంగా అప్లై చేయడం,బ్యాలెట్ పేపర్ కౌంటర్ ఫాయిల్లో ఓటర్ వివరాలు నమోదుపోలింగ్లో రహస్యత్వం పూర్తి స్థాయిలో నిర్ధారించాలన్నారు.పోలింగ్ ఏజెంట్ల ప్రవర్తన, వారి ఫిర్యాదులపై తక్షణ చర్య, గ్రామ పంచాయతీ కౌంటింగ్ సెంటర్లో ఏర్పాట్లు పరిశీలించడం,కౌంటింగ్కు సంబంధించిన ప్రతి దశను నిబంధనలకు అనుగుణంగా నిర్వహించడం,ఫలితాల ప్రకటన, ఎన్నిక సర్టిఫికేట్ జారీ సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. జనరల్ అబ్జర్వర్ రవికిరణ్≈ మాట్లాడుతూ పోలింగ్ ఏజెంట్ల హాజరు, వారి కార్యకలాపాలపై రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలు పాటించాలన్నారు.పోలింగ్ స్టేషన్లో అనవసర రద్దీ లేకుండా యాక్సెస్ నియంత్రణకౌంటింగ్ ప్రక్రియలో పారదర్శకత, వీడియో రికార్డింగ్, ప్రోటోకాల్ అనుసరణఫలితాల ప్రకటనా విధానం పట్ల జాగ్రత్త వహించాలన్నారు ఫలితాల అనంతరం నిర్వహించే ఉపసర్పంచ్ ఎన్నికను తెలంగాణ పంచాయతీ రాజ్ నియమాల ప్రకారం పర్యవేక్షించాలన్నారు. మైక్రో అబ్జర్వర్లు తప్పనిసరిగా పోలింగ్ టీమ్లతో కలిసి పోలింగ్ స్టేషన్లు ,రిసెప్షన్ సెంటర్లు సమయానికి చేరుకోవాలన్నారు.ప్రతి పోలింగ్ స్టేషన్లో పోలింగ్కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయా అన్నది జాగ్రత్తగా పరిశీలించాలన్నారు.ఏ పరిస్థితుల్లోనూ మైక్రో అబ్జర్వర్లు ప్రెసైడింగ్ ఆఫీసర్ లేదా పోలింగ్ ఆఫీసర్ పాత్రలో వ్యవహరించకూడదన్నారు. పోలింగ్ ఏజెంట్లు సక్రమంగా హాజరయ్యారా, వారు ఎన్నికల సంఘం మార్గదర్శకాలు పాటిస్తున్నారా అన్నది పర్యవేక్షించాలన్నారు. శిక్షణలో పోలింగ్కు సంబంధించిన కీలక అంశాలు, బ్యాలట్ బాక్స్ పరిశీలన, సీరియల్ నంబర్ల నమోదు, మార్క్డ్ కాపీ ఆఫ్ ఎలక్టోరల్ రోల్ తయారీ, పోలింగ్ కేంద్ర ప్రవేశ నియంత్రణ, ఓటర్ల గుర్తింపు, ఇండిలేబుల్ సిరా గుర్తు వేయడం, ఓటర్ల నమోదు ప్రక్రియలు, వికలాంగులు, వద్ధుల సహాయం, పోలింగ్ కేంద్రం చుట్టూ ప్రచారం లేదా ఒత్తిడుల పరిశీలన వంటి అంశాలపై మాస్టర్ ట్రైనర్ మెరుగు రామరాజు పాల్గొన్న మైక్రో అబ్జర్వర్లకు విస్తత అవగాహన కల్పించారు. పోలింగ్ సమయంలో ఏవైనా అంతరాయాలు, ఘర్షణలు, ఫిర్యాదులు వచ్చినప్పుడు వాటిని వెంటనే జనరల్ అబ్జర్వర్ దష్టికి తీసుకెళ్లాల్సిన విధానం, పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలట్ బాక్స్ సీలింగ్, ఎన్నికల సామాగ్రి రవాణా, బ్యాలట్ పేపర్ అకౌంట్ తయారీ, ఏజెంట్లకు కాపీల పంపిణీ వంటి అంశాల పైన కూడా విస్తత అవగాహన కల్పించారు. అలాగే కౌంటింగ్ సమయంలో మైక్రో అబ్జర్వర్ల పర్యవేక్షణ బాధ్యతలు, ఫలిత పత్రాలు సక్రమంగా సిద్ధమయ్యాయా అనే విషయాలను పరిశీలించే విధానాలపై కూడా మార్గదర్శకాలను తెలిపారు. శిక్షణ కార్యక్రమం లో జడ్పీ సీఈఓ మాధురి షా, ఇంచార్జ్ డి పి ఓ వసంత, తదితరులు పాల్గొన్నారు.





# గ్రామ అభివృద్ధి ప్రజాసేవే లక్ష్యం

**పోచమ్మ,రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయాలను నిర్మిస్తాం**

**రూ. కోటితో దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణం**

**గణపురంలో కోతుల సమస్యను పరిష్కరిస్తాం**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆశీస్సులతో అభివృద్ధి**

**సర్పంచ్ గా ఆదరించి ఆశీర్వదించండి**

**కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిని కట్కూరి రాధిక శ్రీనివాస్ మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం**

గణపురం రూరల్, డిసెంబర్ 06 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని పోచమ్మ రేణుక ఎల్లమ్మ తల్లి, శ్రీ దక్షిణ ముఖ ఆంజనేయస్వామి దేవాలయాలను నిర్మిస్తామని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిని కట్కూరి రాధిక శ్రీనివాస్ హామీ ఇచ్చారు. శనివారం మండల కేంద్రంలోని పలు వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యానారాయణ రావు సహకారంతో గణపురం మండల కేంద్రంలో రూ. కోటితో దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయం 50 లక్షలతో రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం నిర్మిస్తామని అన్నారు. అదేవిధంగా పోచమ్మ తల్లి, పెద్దమ్మ తల్లి, దేవాలయాలతో పాటు అన్ని కుల సంఘాలకు కమ్యూనిటీ భవనాలు నిర్మిస్తామని రాధిక శ్రీనివాస్ తెలిపారు. తమను భారీ మెజారిటీతో గెలిపిస్తే మండల కేంద్రంలో కోతుల బెడద లేకుండా చేస్తామని ఈ సందర్భంగా అన్నారు. గ్రామంలో అంతర్గత రోడ్లు తాగునీటి సౌకర్యం కల్పించడంతోపాటు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి తమను ఆశీర్వదించాలని సర్పంచిగా అవకాశం కల్పించాలని కట్కూరి రాధిక శ్రీనివాస్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి గెలుపే లక్ష్యంగా ముందడుగు వేయాలని వారన్నారు.















# ఎస్ఎస్‌టి చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన కలెక్టర్




హనుమకొండ, డిసెంబర్ 6, మేజర్ న్యూస్ సూర్య: పున్నేలు క్రాస్ వద్ద ఉన్న స్టాటిక్ సర్వైలెన్స్ టీం చెక్ పోస్ట్ ను శనివారం హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్నికల నిబంధనలు, ఎంసీసీ అమలు, వాహనాల పర్యవేక్షణ, అనుమానాస్పద రవాణా నివారణపై అధికారులు సక్రమంగా పర్యవేక్షణ నిర్వహిస్తున్నారో లేదో కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఎస్ ఎస్ టి చెక్పోస్ట్ కు సంబంధించిన రికార్డును పరిశీలించారు. ఎంతమంది సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తున్నారని, ప్రతిరోజు వాహన తనిఖీలు చేపడుతున్నారా అని కలెక్టర్ అక్కడ విధులు నిర్వర్తిస్తున్న అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని, నియమావళి ప్రకారం ప్రతి వాహనాన్ని నిఖార్సుగా తనిఖీ చేసి ఎలాంటి అనుమానాస్పద రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.



# మిట్టపల్లి సురేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పాత్రికేయులు

**టిజెఏ సంఘం నాయకులు పంతం సురేందర్,విజయేందర్ శ్యామ్**

తొర్రూర్ డిసెంబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య): సినిమా గేయ రచయిత గాయకుడు మిట్టపల్లి సురేందర్ శనివారం తొర్రూరు పట్టణ కేంద్రానికి వచ్చిన సందర్భంగా అతనిని మర్యాదపూర్వకంగా కలిసిన టీజేఏ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్, నాయకులు పంతం విజయేందర్,వెలిశాల శ్యామ్ ఆయనను తొర్రూర్ లో కలిసి ఆత్మీయౌ గా పలకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అసమానతలు అక్రమాలపై ఆయన కలం గళం వినిపిస్తూ సమాజాన్ని చైతన్య పరుస్తున్న





మిట్టపెల్లి సురేందర్ ను అభినందించారు. అదేవిధంగా పాటమ్మ రాంబాబు , మరి కొంతమంది గాయకులను కలవడం అభినందనీయమన్నారు. ఈ గాయకులు మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,వారు ఆకాంక్షించారు., నిరంతరం ప్రజల మధ్యలోనే ఉంటూ సినిమా పాటలురాస్తూ నిరంతరం వరవడితో ముందుకు సాగుతున్న వారిని ప్రశంసించారు. రాబోయే రోజుల్లో మిట్టపల్లి సురేందర్ తోపాటుఆయన అనుచర గాయకులు నవ సమాజ నిర్మాతలుగా ముందుకు సాగాలని వారు కోరారు.

# బెడిసికొట్టిన 'ఏకగ్రీవం' !

**ఏకగ్రీవం వద్దని గ్రామంలో దండోరా**

**లీడర్లు ప్యాకేజీ మాట్లాడుకున్నారని గ్రామస్థుల ఆరోపణ**




గీసుగొండ డిసెంబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని విశ్వనాథపురం గ్రామంలో లీడర్లు ప్యాకేజీ మాట్లాడుకుని ఏకగ్రీవనికి తెరలేపారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లా గీసుగొండ మండలం విశ్వనాథపురం గ్రామంలో కాంగ్రెస్ నుంచి రేవూరి బలపరిచిన అభ్యర్థితో పాటు బీఆర్ఎస్ అభ్యర్థులు బరిలో నిలిచారు.కాగా కొందరు నాయకులు గ్రామస్తుల తీర్మానం లేకుండానే రూ.25 లక్షల ప్యాకేజీ మాట్లాడుకుని బరిలో నిలిచిన అభ్యర్థులతో ప్యాకేజీ మాట్లాడుకుని సర్పంచ్ ,ఉప సర్పంచిగా ప్రకటించుకున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఏకగ్రీవం చేస్తే గ్రామాభివృద్ధికి అభ్యర్థి ఎంతో కొంత ఇచ్చి అభివృద్ధికి సహకరించాలి కానీ డబ్బులకు అమ్ముడుపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.బీఆర్ఎస్ నుంచి నామినేషన్ వేసిన వ్యక్తిని కాంగ్రెస్ లోకి తీసుకుని ఏకగ్రీవం చేసినట్లుగా సమాచారం.

# చంద్రయ్యపల్లి గ్రామ సర్పంచ్ ఏకగ్రీవం



గీసుగొండ డిసెంబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య): గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా గీసుగొండ మం డలంలో రెండవ విడతకు సంబంధించి 21గ్రామ పంచాయతీలు ఉండ గా చంద్రయ్యపల్లి గ్రామపంచాయతీ ఏకగ్రీవం అయ్యింది.ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి బలపరిచిన ఉగ్గే మౌనిక సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు .మండలంలోని విశ్వనాథపురం ఏకగ్రీవం అయినట్టు సమాచారం.

# ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ తరగతులు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 6, మేజర్ న్యూస్ (సూర్య): గ్రామపంచాయతీ ఎన్నికలు 2025 సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సూచనల ప్రకారం మహబూబాబాద్ జిల్లాలో మొదటి విడతలో ఎన్నికలు జరిగే ఐదు మండలాలు మహబూబాబాద్, గూడూరు, కేసముద్రం, నెల్లికుదురు, ఇనుగుర్తి, మండల కేంద్రాలలో మండల స్థాయి ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు, సంబంధిత ఎన్నికల విభాగం మాస్టర్ ట్రైనర్స్ చే ( పి ఓ ) ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. నెల్లికుదురు మండల కేంద్రంలో జరిగిన శిక్షణ తరగతులలో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు మధుకర్ బాబు కూచిపూడి, హాజరై



ఎన్నికల సిబ్బందికి తగు సూచనలు సలహాలు జారీ చేశారు.గూడూరు మండల కేంద్రంలో ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, ఎంపీడీవో, ఎమ్మార్వో, హాజరై య్యారు.కేసముద్రం మండల ప్రత్యేక అధికారి మధుసుదన రాజు హాజరై తగిన సూచనలు చేశారు.మహబూబాబాద్ మండల ప్రత్యేక అధికారి



పురుషోత్తం,ఇనుగుర్తి మండల ప్రత్యేక అధికారిని కృష్ణవేణి, సంబంధిత అన్ని ఎన్నికల విభాగాల అధికారులతో కలిసి స్వయంగా శిక్షణ తరగతులలో పాల్గొనీ హాజరైన ఎన్నికల విభాగం సిబ్బందికి ఎన్నికల విధి నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలు రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలు పాటించవలసిన నియమ నిబంధనలపై క్లుప్తంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమాలను అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్ పర్యవేక్షించారు. శిక్షణకు హాజరైన, గైహాజరైన వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

సూర్య
ఆదివారం | 7 | డిసెంబర్ | 2025


# శాంతి భద్రతల పరిరక్షణలో హోంగార్డ్స్ సేవలు ప్రశంసనీయం

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ సూర్య ప్రతినిధి, డిసెంబర్ 6, మేజర్ న్యూస్: శాంతి భద్రతల పరిరక్షణలో హోంగారడ్స్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. శనివారం 63వ హోంగారడ్స్ ఆవిర్భావ దినోత్సవాన్ని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా నిర్వహించారు. పోలీస్ కమిషనరేట్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోంగారడ్స్ నిర్వహించిన పరేడ్ ఆహ్వానితులతో పాటుతో పాటు పోలీస్ అధికారులకు అకర్షణగా నిలిచింది. అనంతరం విధి నిర్వహణలో రాణించిన హోంగారడ్స్ కు వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదిగా ప్రశంస పత్రాలను అందజేయడంతో పాటు, ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకోని అధికారులు నిర్వహించిన క్రీడల్లో రాణించిన హోంగారడ్స్ కు సీపీ బహుమతి ప్రధానం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ హోంగారడ్స్ ను ఉద్దేశించి మాట్లాడుతూ ముందుగా హోంగారడ్స్ సిబ్బంది ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, హోంగారడ్స్ సిబ్బంది పోలీస్ శాఖకు అందిస్తున్న సేవలు అభినందనీయమని, మీ సేవలను మరువమని అన్నారు. ముఖ్యంగా హోంగారడ్స్ సిబ్బంది పోలీస్ శాఖకు అందిస్తున్న సేవలకు తగ్గట్లుగానే హోంగారడ్స్ సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపిస్తోందని, దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో హోంగారడ్స్ సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక పథకాలను అమలు చేయబడుతున్నాయని




వీటిని ప్రతి ఒక్క హోంగార్డ్ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా ఏరాష్ట్రంలో లేని విధంగా మన తెలంగాణలో హోంగార్డ్ సిబ్బంది అత్యధిక గౌరవ వేతనం అందించడంతో పాటు, ట్రాఫిక్ పోలీసులతో సమానంగా ట్రాఫిక్ విభాగంలో విధులు నిర్వహించే హోంగారడ్స్ కు 30శాతం అదనపు వేతనం, పరేడ్ అలవెన్సు వంద రూపాయల నుండి రెండు వందల రూపాయలకు పెంచడం జరిగిందని, వీటితో పాటు ఉలన్ జాకేట్లు, రెన్కోట్స్ అందించబడ్డాయని ప్రధానంగా హోంగారడ్స్ ఉచిత వైద్య సదుపాయం కల్పనకోసం ప్రభుత్వం ఆలోచన చేస్తోందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో డీసీపీలు అంకిత్ కుమార్, కవిత, అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్,శ్రీనివాస్, ప్రభాకర్ తో పాటు ఏసిపిలు, ఆర్.ఐలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఎస్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది, హోంగారడ్స్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





## గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించాలి



హనుమకొండ సూర్య ప్రతినిధి, డిసెంబర్ 6, మేజర్ న్యూస్ సూర్య: రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా ప్రశాంతమైన వాతావరణం నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారుల ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం కాజీపేట ఏసీపీ కార్యాలయంలో తనిఖీ చేశారు. ఉదయం కార్యాలయానికి చేరుకున్న పోలీస్ కమిషనర్ కు కార్యాలయ సిబ్బంది అధికారులు పూల మొక్కను అందజేసి స్వాగతం పలకగా, సాయుధ పోలీసులు గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయ పరిసరాలను పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్పెషల్ గ్రేవ్, ఎస్టీ. ఎస్సీ, పెండింగ్ కేసులతో పాటు, కార్యాలయం సంబంధించిన పలు రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. చివరగా కాజీపేట డివిజన్ పోలీస్ అధికారులతో సిపి మాట్లాడుతూ రాబోవు ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎన్నికల నిబంధనలను అతిక్రమించే వారిపై అలసత్వం వహించవద్దని సిపి అధికారులకు సూచించారు. తనిఖీల్లో సెంట్రల్ జోన్ డీసీపీ కవిత, కాజీపేట ఏసీబీ ప్రశాంత్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు పుల్యాల కిషన్, సుధాకర్ రెడ్డి, చేరాలు, శ్రీధర్ రావు, పులి రమేష్ పాల్గొన్నారు.

# ఐజేయూ నేతలను సన్మానించిన గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ బాధ్యులు

హనుమకొండ టౌన్, డిసెంబర్ 6, మేజర్ న్యూస్ సూర్య: నూతనంగా ఎన్నికైన ఐజేయూ నేషనల్ కౌన్సిల్ సభ్యులు, వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో శనివారం ఘనంగా సత్కరించారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇటీవల ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) జాతీయ కౌన్సిల్ మెంబర్లుగా ఎన్నికైన సీనియర్ జర్నలిస్టులు గడ్డం రాజిరెడ్డి, వల్లాల వెంకటరమణ, తోట సుధాకర్,సంగోజు రవి, టీయుడబ్ల్యూజె (ఐజేయూ) వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన శ్రీరాం రాంచందర్, మట్ట దుర్గాప్రసాద్ లను శాలువాలతో సత్కరించి మెమోంటో లు అందించి సన్మానించారు. యూనియన్ కు విశేష సేవలందించి నేషనల్ కౌన్సిల్ సభ్యుడిగా పదవీకాలం పూర్తి చేసుకున్న నల్లాల బుచ్చిరెడ్డిని ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారం సదయ్యలు మాట్లాడుతూ యూనియన్ బలోపేతం కోసం పనిచేస్తున్న నేతలకు పదవులు రావటం అభినందనీయమని అన్నారు. ఐజేయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె. విరహత్ అలీ, రాంనారాయణ నాయకత్వంలో రాష్ట్రంలో జర్నలిస్టుల అభ్యున్నతి కోసం పనిచేస్తున్న యూనియన్ టీయుడబ్ల్యూజె (ఐజేయూ) మాత్రమేనని అన్నారు. క్లబ్ లో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి బొల్ల అమర్, ఉపాధ్యక్షుడు కొడిపెల్లి దుర్గాప్రసాదరావు, జాయింట్ సెక్రెటరీలు వలిశెట్టి సుధాకర్, పొడిచెట్టి విష్ణువర్ధన్, కార్యవర్గ సభ్యులు ఎండీ నయీంపాషా, విజయరాజ్, ఐజేయూ



రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపెల్లి మధు, కార్యవర్గ సభ్యులు కంకణాల సంతోష్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి, నాయకులు సిహెచ్ సోమనర్సయ్య, ఎం. రాజేంద్రప్రసాద్, సంపత్ రావు, ఉస్మాన్ పాషా,పి.కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు

# ఎన్నికల కోడ్ అమలు

### ఏకగ్రీవ గ్రామాల్లోనూ ఎన్నికల కోడ్ అమలు

### హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ సూర్య ప్రతినిధి, డిసెంబర్ 6, మేజర్ న్యూస్: జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం తెలిపారు. మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్నందున, చివరి దశ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు. ఏకగ్రీవ



గ్రామపంచాయతీల్లోను ఎన్నికల కోడ్ యథాతదంగా అమల్లోనే ఉంటుందన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చివరి దశ ఎన్నికల ప్రక్రియ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటున్నందున ఎవరూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించవద్దని, ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు చివరి దశ పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ ను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించకుండా ఉండేలా ఎన్నికల విధులను నిర్వర్తిస్తున్న అధికారులు



పర్యవేక్షణ చేయాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని, చివరి దశ ఫలితాలు వెలువడే వరకు ఎన్నికల కోడ్ ను పక్కాగా అమలు చేయాలని తెలిపారు. ఈనెల 11, 14, 17 తేదీల్లో జిల్లాలోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.



## ఎన్నికల సంఘం నిబంధనలను

# పకడ్బందీగా అమలు పరచాలి



నెక్కొండ డిసెంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య): గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమ నిబంధనలు క్షేత్రస్థాయిలో పగడ్బందీగా అమలయ్యేలా ఎన్నికల సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల పరిశీలకులు బాల మాయాదేవి ఆదేశించారు. నెక్కొండ మండలం అమీన్ పేట, చెన్నా రావుపేట మండలం జల్లి గ్రామాలలో శనివారం జిల్లా ఎన్నికల పరిశీలకులు పర్యటించి నామినేషన్ల స్క్రూట్ ని ప్రక్రియ తదితర ఏర్పాట్లను పరిశీలించి ఎన్నికల అధికారులకు దిశానిర్దేశం చేశారు. నామినేషన్ స్క్రూటిని పరిశీలించి, ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాటిక్ సర్వైలెన్స్ టీం ల పనితీరును ఎన్నికల పరిశీలకులు పరిశీలించి, చెక్పోస్టులు, వాహనాల తనిఖీలు, నగదు,మద్యం,బహుమతుల వంటి అక్రమ రవాణాను నిరోధించే చర్యలను పరిశీలకులు ప్రత్యక్షంగా పరిశీలించారు.పరిశీలకుల బృందాలు నిర్వహిస్తున్న తనిఖీలు, వీడియో రికార్డింగ్, వాహనాల నమోదు, అనుమానాస్పద వస్తువుల స్వాధీనం, పత్రాల నిర్వహణ పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు.రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమ నిబంధనలు మరియు మార్గ దర్శకులను అధికారులు తప్పకుండా పాటించాలని ఆమె సూచించారు. నిష్పక్షపాతంగా ఎన్నికల ప్రక్రియ యొక్క నియమ నిబంధనలు క్షుణ్ణంగా తెలుసుకుని, ఎలాంటి పక్షపాతం లేకుండా పారదర్శకంగా సేవలు అందించాలని బాల మాయాదేవి అధికారులకు సూచించారు.ఈ సందర్శనలో జిఎం ఇండస్ట్రీస్ నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమలు

### వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### ఏకగ్రీవం జరిగిన గ్రామాల్లోనూ ఎన్నికల కోడ్ అమలు




వరంగల్ , డిసెంబర్ 6, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్నందున, చివరి దశ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు. ఏకగ్రీవ గ్రామపంచాయతీల్లోను ఎన్నికల కోడ్ యథాతదంగా అమల్లోనే ఉంటుందన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చివరి దశ ఎన్నికల ప్రక్రియ పుర్రియ్యే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటున్నందున ఎవరూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించవద్దని, ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు చివరి దశ పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ ను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించకుండా ఉండేలా ఎన్నికల విధులను నిర్వర్తిస్తున్న అధికారులు నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని, చివరి దశ ఫలితాలు వెలువడే వరకు ఎన్నికల కోడ్ ను పక్కాగా అమలు చేయాలని తెలిపారు. ఈనెల 11, 14, 17 తేదీల్లో జిల్లాలోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, నాయకులు, అలాగే ప్రజలు ఎంసీసీ నిబంధనలు పూర్తిగా పాటించి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## మీడియా సెంటర్ సందర్శించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్6,మేజర్ న్యూస్ (సూర్య): గ్రామపంచాయతీ ఎన్నికలు – 2025, సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) నీ శనివారం సాయంత్రం ఎన్నికల సాధారణ పరిశీలకులు మధుకర్ బాబు కూచిపూడి పరిశీలించారు.ఆయన కు డీపీ ఆర్ ఓ పూల మొక్క ను అందజేశారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మధుకర్ బాబు మాట్లాడుతూ జిల్లాలో ప్రతిరోజు ప్రసారమయ్యే, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలలో ఎన్నికలకు సంబంధించి వస్తున్న వార్త కథనాలను శ్రద్ధగా పరిశీలించి రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచించిన ప్రకారం గమనిస్తూ ఉండాలని డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్ కు తెలిపారు.ఆయన వెంట కార్యాలయ సిబ్బంది కాల్వ రాము, కృష్ణ ప్రసాద్, తదితరులు ఉన్నారు.



# ప్రలోభాలకు లొంగకుండా ఓటేయండి

నెక్కొండ, డిసెంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య):గ్రామపంచాయతీ ఎన్నికలలో పౌరులు నిర్లిప్తతను వీడి ఓటు హక్కు వినియోగించుకోవాలని, ప్రలోభాలకు లొంగిపోకుండా ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో భాగస్వాములు కావాలని కన్స్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ )రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ శాస్త్రి, జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం (డిసిఐసి) జిల్లా కార్యదర్శులు ఈగ సత్యనారాయణ, బెజ్జంకి ప్రభాకర్ కోరారు. నెక్కొండ మండలంలో శనివారం రెవెన్యూ, పోలీసు, ఉపాధ్యాయ వర్గాలతో కలిసి వినియోగదారుల సంఘాల ఆధ్వర్యంలో ఓటరు చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించారు.నెక్కొండ తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రాజ్ కుమార్, పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ రవి, నెక్కొండ మండలం అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి హెడ్మాస్టర్ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. విలువలకు కట్టుబడిన వ్యక్తులకు పట్టం కట్టాలని, సర్పంచ్, వార్డు మెంబర్లు ఎవరు నచ్చకపోయినా ఓటు వేయకుండా ఇంటివద్ద ఉండిపోరాదని , ఖచ్చితంగా పోలింగ్ స్టేషన్ కు వెళ్లి 'నోటా' కైనా తమ ఓటు వేయాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధం లాంటిదన్నారు. ఎన్నికల ప్రక్రియలో అక్రమాలను నివారించేందుకు ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల సంఘం జారీ చేసిన టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేసి తమ ఫిర్యాదులను తెలియజేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంఘం ప్రతినిధులు బోయిని వెంకటస్వామి ,మైస వసంత, ఉపాధ్యాయులు భూలక్ష్మి దయాకర్ రమేష్ నూరజ్ ,శ్రీనివాసచారి, అంగన్వాడీ టీచర్లు సుజాత,సునీత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.







# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలు సాధించాలి

## వరంగల్ బార్ అధ్యక్షులు వలుస సుధీర్




వరంగల్ లీగల్ డిసెంబర్ 6: మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతిని వరంగల్ బార్ అసోసియేషన్ అంబేద్కర్ సమావేశ మందిరంలో శని వారం ఘనంగా నిర్వహించారు. న్యాయవాదులు, బార్ అసోసియేషన్ సభ్యు లు బాబాసాహెబ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు వలుస సుధీర్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబే ద్కర్ బహుముఖ మేధావిగా, ఉద్దండ న్యాయకోవిదునిగా, అద్వితీయమైన భారత రాజ్యాంగ నిర్మాతగా, ప్రపంచంలోనే ఉన్నత కీర్తిని పొందారని,ఆనాటి సమాజంలో అస్పృశ్యత అంటరానితన నిర్మూలనకోసం నిర్విరామంగా పోరాడి, బడుగుబలహీన వర్గాల అభున్నతికోసం, సమాన హక్కుల కోసం అహర్నిశలు శ్రమించి అణగారిని జాతుల ఆశాజ్యోతిగా నిలిచారని, అంబేద్కర్ చూపించిన రాజ్యాంగ మార్గం నేటికీ ప్రతి న్యాయవాది, ప్రతి పౌరుడికి మార్గదర్శకమైందన్నారు. సమాజంలో సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ అనే విలువలు చాటిచెప్పిన మహనీయుడి స్ఫూర్తితో ముందుకు సాగాలని, న్యాయవాద వృత్తిలో నైతికత, రాజ్యాంగబద్ధత, సేవాభావం ప్రధాన ఆధారా లు కావాలని అన్నారు. న్యాయరంగంలో సేవలందిస్తున్న వారందరూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలను ప్రతిదినం ఆచరణలో పెట్టాలని, అణగారిన బడుగు బలహీన వర్గాల జాతులు ఐక్యంగా చైతన్యవంతులై అక్షరమే ఆయుధంగా అంబేద్కర్ మార్గంలో సమాజంలో స్వేచ్ఛ,సమానతను సాధించాలని యువ న్యాయవాదులకు సూచించారు.అనంతరంకార్యక్రమంలో పలువురు న్యాయవాదులు అంబేద్కర్ జీవితాన్ని, సేవలను కొనియాడుతూ ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా జనార్ధన్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మైదం జయపాల్, ప్రధాన కార్యదర్శి డి.రమాకాంత్, సంయుక్త కార్యదర్శి ముసిపట్ల శ్రీధర్ గౌడ్, మహిళా సంయుక్త కార్యదర్శి రేవూరి శశిరేఖ, కోశాధికారి సిరుమళ్ల అరుణ,కార్యవర్గ సభ్యులు ఇజ్జేగిరి సురేష్,వరంగల్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఆనంద్ మోహన్,వి.వెంకట రత్నం,అల్లం నాగరాజు, శామంతుల శ్రీనివాస్, ఓరుగంటి కోటేశ్వర్,గంజి రమేష్, సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ లో చేరిన వంచనగిరి సొసైటీ డైరెక్టర్



గీసుగొండ డిసెంబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని వంచనగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు,సొసైటీ డైరెక్టర్ కౌడగాని స్వప్న శ్రీనివాస్ ఆ పార్టీని వీడి పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థికి సిపిఎం మద్దతు

### సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు దావూద్



ఏటూరునాగారం, డిసెంబర్ 6, మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీని అభివృద్ధి చేసే సత్తా ఉన్న కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు కు మా పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతోందని సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎండి.దావూద్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు దావూద్ మాట్లాడుతూ ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు సతీమణి శ్రీలత సర్పంచ్ గా పోటీలో ఉండడం చాలా సంతోషంగా ఉందని, పరిపాలనకు అర్హులైన వ్యక్తులు శ్రీలతని,ఆమె గెలుపుకోసం మా పార్టీ నాయకులు, కార్యకర్తలు పూర్తిగా సహకరిస్తారని,గ్రామంలోని సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని కోరారు.

### సిపిఎం పార్టీ మద్దతునివ్వడం సంతోషకరం...

బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి కాకులమర్రి శ్రీలత సర్పంచ్గా పోటీ చేస్తున్న నాకు సీపీఎం పార్టీ నాయకులు పూర్తి మద్దతు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని, వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా తనవంతుగా ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తానని బీఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు అన్నారు. సర్పంచ్ ఎన్నికల అనంతరం అభివృద్ధి పనులపై దృష్టి పెట్టి, గ్రామ పంచాయతీ ప్రక్షాళన చేస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గడదాసు సునీల్కుమార్, వలిబాబా, శ్రీనివాస్, ఖాజాపాషా, ఫత్తెమహమ్మద్, వంగరి సుధాకర్,ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



చిట్యాల, డిసెంబర్ 6 మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు జన్నే యుగేందర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య, అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు దొడ్డి కిష్టయ్య లు మాట్లాడుతూ కులాలు నిర్మూలన కావాలని విద్య ఏ ఒక్కరి సొత్తు కాదని చాటి చెప్పిన మహనీయుడు ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించి, ప్రపంచ దేశాలలో గుర్తింపు పొందిన గొప్ప న్యాయ కోవిదుడన్నారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఆ మహనీయుని అడుగు జాడల్లో నడుస్తూ మహనీయుని ప్రజలు నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్రపు రాజేందర్, పుల్ల ప్రభాకర్, మండల సీనియర్ నాయకులు ధబ్బేట రమేష్, విగ్రహం దాత కట్కూరి నర్సయ్య, కట్కూరి మొగిలి, మండల మాజీ అధ్యక్షులు సరిగోమ్ముల రాజేందర్, మండల ప్రచార కార్యదర్శి, కట్కూరి రాజు, గురుకుంట్ల కిరణ్, గడ్డం కొమురయ్య, గడ్డం సదానందం, పాముకుంట్ల చందర్, గుర్రపు తిరుపతి, శీలపాక ప్రణీత్, గుర్రపు రాజమౌళి, ఏకు కిషన్, గుర్రపు శంకర్, శనిగరపు మొగిలి, సరిగోమ్ముల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాభివృద్ధి చేస్తా




బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు

ఏటూరునాగారం, డిసెంబర్ 6,మేజర్ న్యూస్ సూర్య:స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని స్థానిక బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆయా వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి శ్రీలత మాట్లాడుతూ గ్రామంలోని ఆయా వీధుల్లోని అంతర్గత రోడ్లు త్రాగునీరు డ్రైనేజీ తదితర సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో ప్రధానంగా ఉన్న సమస్య కోతుల బెడదను నివారించడంతో పాటు, గ్రామపంచాయతీలో పేరుకుపోయిన అవినీతి సమస్యను ప్రక్షాళన చేస్తానన్నారు. స్థానిక ఎన్నికల్లో అధిక మెజారిటీతో గెలిపిస్తే ప్రజల సుఖ సంతోషాలలో పాలుపంచుకొని, వారి వెన్నంటే ఉంటూ గ్రామ సమస్యలను పరిష్కరిస్తానన్నారు.

### బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థికి మద్దతు పలికిన గౌడ సంఘం

గౌడ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ



ఆలయాన్ని బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు సందర్శించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం పెద్దలు గతంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఎంతో సహకరించారని, సర్పంచ్ బరిలోనున్న కాకులమర్రి శ్రీలతకు తమ పూర్తి మద్దతును ప్రకటించారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఉత్తమ హోంగార్డ్ గా సీతారాం నాయక్

చిట్యాల, డిసెంబర్ 6 మేజర్ న్యూస్: 63వ హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు చిట్యాల పోలీస్ స్టేషన్కు చెందిన హోంగార్డ్ బానోతు సీతారాం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.. చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో తనకు కేటాయించిన కోర్టు ప్రాసెస్ డ్యూటీలో సీతారాం అత్యుత్తమ సేవలు అందించారు. ఆయన పని తీరును గుర్తించిన జిల్లా పోలీస్ యంత్రాంగం హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎస్పీ ద్వారా ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సీతారాంను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ నరేష్ కుమార్, డిఎస్పీ సంపత్ రావు, హోంగార్డ్ ఆర్.ఐ పూర్ణ, వెల్ఫేర్ ఆర్ఐ కాసిరం నాయక్ లు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ రూపకర్తకు ప్రజాసంఘాల ఘన నివాళి

మహా ముత్తారం డిసెంబర్ 6 (మేజర్ న్యూస్ సూర్య): శనివారం మహా ముత్తారం మండల కేంద్రంలో డా బి ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా ప్రజా సంఘల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా నాయకులుమాట్లాడుతూ ఆధునిక భారతదేశ చరిత్రలో అంబేద్కర్కు అత్యంత ప్రాముఖ్యం ఉందని దేశ జనాభాలో పది శాతం ఉన్న అగ్రవర్ణాల వారు, తొంభైశాతం ఉన్న అణగారిన వర్గాల ప్రజల మెడల్లకు బానిస సంకెళ్ల వేసి తరతరాలుగా వారితో వెట్టిచాకిరీ చేయించుకున్నా రు. స్వాతంత్ర్యానంతరం ఇలాంటి పరిస్థితులను రూపుమాపి, దేశ సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితులను సరిసమానం చేసేందుకు కృషి చేసిన వ్యక్తి డా. బీఆర్ అంబేద్కర్. వర్ధంతి దళిత కుటుంబంలో జన్మించి, ఎన్నో కష్టాలు పడి, పోరాటాలు, త్యాగాలు చేసి భారత రాజ్యాంగం అనే గ్రంధాన్ని రచించిన ఒక విశిష్ట సంఘ సంస్కర్త'గా మాత్రమే నేటి పాలకులు అంబేద్కర్ను పరిమితం చేశారు.కానీ, అణగారిన వర్గాలకు ఏ లక్ష్యాలను సాధించుకో వాలని చెప్పాడో వాటిని నేటి పాఠ్యాంశాల్లో చేర్చకపోవడం దేశ అగ్రవర్ణ పాలకుల స్వార్థబుద్ధికి నిదర్శనంని భారత ప్రజలందరి మధ్యా 'స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం, ప్రజాస్వామ్యం, గణతంత్ర' భావాలు కలలుగని, ఆయా అంశాలను రాజ్యాం గంలో పొందుపరిచాడు. ఒకపక్క బ్రిటీష్ పాలకులపై రాజీపడని



స్వాతంత్ర్య పోరాటం సాగిస్తూనే, మరోపక్క నాటి అగ్రవర్ణ నాయకులతోనూ అంతే స్థాయిలో తీవ్ర పోరాటం చేశాడు. ఈ కార్యక్రమం లో అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు పీక కిరణ్. జాతీయ మాల మహానాడు మంతిని నియోజకవర్గ ఇంచార్జి కందుగుల రాజన్న. అల్ ఇండియా అంబేద్కర్ యువజన మండల అధ్యక్షులు రామగిరి రాజు, మండల ప్రధాన కార్యదర్శి లింగమళ్ళ శంకర్ బోట్ల నరేష్ పాల్గొన్నారు

# బహుజన భాస్కరుడు అంబేద్కర్



### అంబేద్కర్ దార్శనికత మహోన్నతం

### దళితరత్న - నమిండ్ల చిన్నస్వామి

### ఎఫ్సీఐ గోదాం వద్ద అంబేద్కర్ కు ఘన నివాళులు

గీసుగొండ డిసెంబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య)బహుజన భాస్కరుడు డా.బీఆర్ అంబేద్కర్ అని దళిత రత్న నమిండ్ల చిన్నస్వామి అన్నారు.శనివారం ఎఫ్సీఐ గోదాం వద్ద అంబేద్కర్ పరస్పర సహకార సంఘం ఆధ్వర్యంలో ఈసంపెల్లి సాంబయ్య అధ్యక్షతన డా.బిఆర్ అంబేద్కర్కు 69 వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ వరంగల్ జిల్లా దళిత రత్న నమిండ్ల చిన్న స్వామిముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని నిమ్నజాతి వర్గాలకు రాజ్యాధికారాన్ని చేరువ చేసే దిశగా అంబేద్కర్ రాజ్యాంగ రచన చేశారని,అంబేద్కర్ కృషి వల్లే నేడు అణగారిన వర్గాలు ఆత్మ గౌరవంతో జీవిస్తున్నట్లు తెలిపారు.పేదల పాలిట ఆశాజ్యోతి,అభాగ్యుల పాలిట భవిష్యత్తు కాంతి,అసమాన తలనే చీకటిని చీల్చి అనగారిన వర్గాల జీవితాల్లో,వెలుగుల వేకువ,తెచ్చేందుకు వచ్చిన వేగుచుక్క,కుల,మత,వర్గ,వైశ్యామ్యాలు లేని జాతి కోసం ఆహర్నిశలు శ్రమించిన దర్శనికుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.ప్రతి దళితుడి పుస్తకంలో ఆయనో అక్షరం,భారత జాతికి దిక్సూచిగా నిలిచి కోట్లాదిమంది బహుజనుల జాతకాలను మార్చిన మహా రచయిత,పాలన దాక్షుడు, అంతర్జాతీయ స్థాయిలో భారత కీర్తి పతాకాలను రెపరెపలాడించిన ధన్యజీవి అంబేద్కర్ అన్నారు.అనగారిన వర్గాల హక్కుల సాధన కోసం,అలుపెరుగక పోరాడిన యోధుడు,చట్టసభల్లో దళితుల స్వరాన్ని వినిపించిన పార్ల



మెంటేరియన్ ' నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు' జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు ' అని చెప్పే అంబేద్కర్ ఒక వ్యక్తి మాత్రమే కాదు అతీత శక్తి,ఒక ఉద్యమం సామాజిక సమానత్వం కోసం,ఉద్యమం సాగించిన రథసారథి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో 17వ డివిజన్ కార్పొరేటర్ గద్దెబాబు,15వ డివిజన్ కార్పొరేటర్ ఆకులపల్లి మనోహర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ దుపాకీ సంతోష్ కుమార్,వల్లెం సుధాకర్,గ్రామ పార్టీ అధ్యక్షులు నిమ్మ కా యల రాజు, కార్యదర్శి ఇసంపల్లి కరుణాకర్,మహిళా సంఘం అధ్యక్షురాలు ఇసంపెల్లి లక్ష్మి, గాడుదుల రాజు,ఎండి సలీం,ఎండి యాకూబ్,చింతం వెంకటేష్,ఇసంపల్లి ప్రభాకర్,శృతి,సృజన్,సాల్మన్,అజయ్, పాస్టర్ శ్రీనివాస్ ఇసంపెల్లి, మరియు మున్సిపాలిటీ శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించిన కలెక్టర్

రాయపర్తి, డిసెంబర్ 6(మేజర్ న్యూస్ సూర్య):మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తెలంగాణ రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సత్యశారదా సందర్శించారు.ఈ సంద ర్భంగా కలెక్టర్ సత్యశారద మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో స్థానిక ఎన్నికలు జరుగుటకు ప్రిసైడింగ్ అధికారులు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో రామ్ రెడ్డి,తహసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో కిషన్,ఖీఖీ లు సుధీర్ బాబు, నాగేశ్వరరావు, పరమేశ్వర్, ఆచార్యులు,పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి



మహాదేవపూర్. డిసెంబర్ 6.మేజర్ న్యూస్ సూర్య: మహదేవపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ భవన ఆవరణలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.మండల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ అధ్యక్షతన డాక్టర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగం వల్లనే ఈరోజు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు అగ్రవర్ణ పేదలకు సమన్యాయం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాది అన్నారు.దేశంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి సమాజానికి దిశా నిర్దేశం చూపిన మహనీయులని ఆయన కొనియాడారు.మహనీయుల అడుగుజాడల్లో నడవాలని ఆయన ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మాజీ కోప్షన్ షైబొద్దీన్ మీర్జా అక్తర్ అహ్మద్ బెగ్ చాగర్ల రాజు. దళిత సంఘ నాయకులు నల్లబూగ సమ్మయ్య. ఆతుకూరి సారయ్య. కన్నూరి గట్టయ్య. కన్నూరి శ్రీనివాస్.నల్లబూగ దేవరాజు.రాసపల్లి లక్ష్మణ్ . బాన్సోడ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై జరుగుతున్న హింసలను అరికట్టాలి

### జిల్లా మహిళా సంక్షేమ అధికారి మల్లేశ్వరి

చిట్యాల, డిసెంబరు 6 మేజర్ న్యూస్: మహిళలు యువ బాలికలపై జరుగు తున్న దౌర్జన్యాలు, హింసను అరికట్టడానికి ప్రతి ఒక్కరు పాటుపడాలని జిల్లా మహిళా సంక్షేమ శాఖ అధికారి మల్లేశ్వరి అన్నారు. శనివారం మండల కేంద్రం లోని మండల సమైక్య కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా హింస నిర్మూలన వారోత్స వాలలో జిల్లా సంక్షేమ అధికా రి మల్లేశ్వరి పాల్గొని మాట్లాడారు. మహిళలు పని ప్రదేశాల్లో, ఉద్యోగరీత్యా, ఇంటి వద్ద ఎదుర్కొంటున్న హింసలు, వరకట్న వేధింపులు, మోస పూరిత ప్రలోభాలకు, బెదిరింపులకు గురి





చేస్తున్నారని అన్నారు. మహిళలపై జరుగుతున్న అరాచకాలను అరికట్టా డానికీ చిన్నప్పటినుండి ఆడ పిల్లలకి ఆత్మవిశ్వాసము,, ధై ర్య సాహసాలు ,చదువు, అన్ని రంగాలలో పాల్గొనే లాగా ప్రజలందరూ ప్రోత్సహించాలని కోరారు. మహిళలకు, పిల్లలకు ఉన్న చట్టాలపై అందరూ అవగాహన కలిగి ఉన్నప్పుడు మహిళలపై జరుగుతున్న హింసలను ఆరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సూపర్ వైజర్ జయప్రద, మహిళా శక్తి కేంద్రం అనూష, మమత, ఐకెపి ఏపీఎం రాజేందర్, వివో అధ్యక్షులు, కొక్కుల ఉమ తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

### సర్పంచ్ అభ్యర్థి పోలేపెల్లి సంపత్ రెడ్డి



స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 06,మేజర్ న్యూస్ (సూర్య): స్టేషన్ ఘనపూర్ మండలం పామునూరు గ్రామంలో సర్పంచ్ గా పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోలేపెల్లి సంపత్ రెడ్డి శనివారం గ్రామంలోని వాడ వాడలో ప్రచారం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ గ్రామం లో పలు సమస్యలు నెల కొని ఉన్నాయని తాను గ్రామాభివృద్ధికి సేవ చేయాలనే తపనతో సర్పంచ్ గా బరిలోకి దిగడం జరిగిందన్నారు.గ్రామస్తులు తనను ఆశీర్వదించి గెలిపిస్తే సీఎం రేవంత్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకరంతో మరిన్ని నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు.కావున గ్రామ ప్రజలు ఈ నెల 11 న జరిగే ఎన్నికల్లో తనకు కేటాయించిన బ్యాట్ గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

# పోలింగ్ నిర్వహణను నిశితంగా పరిశీలించాలి



## మైక్రో అబ్జర్వర్ల శిక్షణ తరగతుల్లో కీలక సూచనలు చేసిన సాధారణ పరిశీలకులు

ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 6 (మేజర్ న్యూస్): గ్రామ పంచాయతీ ఎన్నికలలో కీలకమైన ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలన జరపాలని సాధారణ పరిశీలకుడు (ఎన్నికలు) ప్రశాంత్ కుమార్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆయిల్ ఫెడ్, హైదరాబాద్ మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సూక్ష్మ స్థాయిలో పరిశీలన జరిపేందుకు వీలుగా నియమించబడిన మైక్రో అబ్జర్వర్లకు శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ విచ్చేసి మైక్రో అబ్జర్వర్లకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూక్ష్మ పరిశీలకుల ర్యాండమైజేషన్ ప్రక్రియను అనుసరిస్తూ మైక్రో అబ్జర్వర్లకు ఆయా ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలలో పరిశీలన బాధ్యతలు కేటాయించడం జరుగుతుందన్నారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఏర్పర్చుకోవాలని, అప్పుడే పోలింగ్ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించగల్గుతారని అన్నారు. ముఖ్యంగా పోలింగ్ కు ముందురోజు ఉదయం 6గంటల సమయానికే డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకొని పోలింగ్ సిబ్బందికి అందించే సామాగ్రి సక్రమంగా అందినదా, లేదా అనేది పరిశీలించాలని, అనంతరం పోలింగ్ సిబ్బందితో కలిసి పోలింగ్ స్టేషన్లకు చేరుకోవాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా, పూర్తి పారదర్శకంగా జరుగుతోందా లేదా అన్నది నిశిత పరిశీలన చేయాలని, గమనించిన అంశాలను జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేవా అన్నది గమనించాలని, సీక్రెట్ పోలింగ్ కంపార్ట్మెంట్ సరిగానే ఏర్పాటు చేశారా అన్నది పరిశీలించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర అధికారులు నిర్వర్తిసున్న విధులను గమనించాలని, టెండర్, ఛాలెంజ్ ఓటింగ్



లు జరిగితే వాటి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. అయితే పోలింగ్ ప్రక్రియ తీరుతెన్నులను పరిశీలించడం వరకే మైక్రో అబ్జర్వర్ల బాధ్యత అని, ఎక్కడ కూడా పోలింగ్ విధుల్లో జోక్యం చేసుకోకూడదని ఆయన హితవు పలికారు. పోలింగ్ ప్రారంభమైనప్పటి నుండి పూర్తయ్యేంత వరకు అన్ని అంశాలను గమనిస్తూ, ఎప్పటికప్పుడు వాటిని జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని, ఓటింగ్ గోప్యతను కాపాడే విధంగా మైకో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. సమస్యాత్మక కేంద్రాలలో మరింత ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, పోలింగ్ కేంద్రం బయట, పరిసర ప్రాంతాల్లోనూ జరిగే అంశాలను గమనిస్తూ జాగరూకతతో వ్యవహరించాలని అన్నారు. ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లను అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్లు ప్రభావితం చేయకుండా నిఘా ఉంచాలని, ఎన్నికల సంఘం గుర్తింపు కార్డులు కలిగిన వారు, ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న వారు మినహా, ఇతరులెవరిని పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లేందుకు అనుమతి లేదన్నారు. కరదీపికలోని అంశాలను పూర్తి స్థాయిలో ఆకళింపు చేసుకుని తదనుగుణంగా విధులు నిర్వహించాలని మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. ఈ శిక్షణ తరగతుల్లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ జయ ప్రకాష్, మాస్టర్ ట్రైనర్లు, మైక్రో అబ్జర్వర్లు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# గెలిపించి ఆదరించండి మీ పిల్లలకు ఉచిత విద్య

## గ్రామ పంచాయతీ పరిధి పిల్లలకు అవకాశం కల్పిస్తాం

## పరశురాంపల్లి సర్పంచ్ అభ్యర్థి ఉడుత సాంబయ్య యాదవ్

గణపురం రూరల్, డిసెంబర్ 06 మేజర్ న్యూస్ సూర్య: పరశురాంపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లలకు ఉచిత విద్యను అందిస్తానని బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఉడుత సాంబయ్య యాదవ్ హామీ ఇచ్చారు. శనివారం పరుశురాంపల్లి



గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలైన రవి నగర్, జంగుపల్లి లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ తమ శ్రీ నేతాజీ ఉన్నత పాఠశాలలో గ్రామపంచాయతీ పరిధిలోని విద్యార్థులందరికీ కేవలం ప్రయాణ చార్జీలు మాత్రమే తీసుకొని ఉచిత విద్య అందిస్తామని అన్నారు. పేద ప్రజలకు అవసరమైన ఉచిత విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ప్రజలు ఆశీర్వదించి సర్పంచిగా గెలిపించాలని ఉడుత సాంబయ్య యాదవ్ విజ్ఞప్తి చేశారు.



## మేడారం దేవాలయం పునర్నిర్మాణ పనులను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకన్

### భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవాలయ ఆవరణలో భద్రతా ఏర్పాట్లు పరిశీలన



ములుగు క్రైమ్, డిసెంబర్ 06(మేజర్ న్యూస్ సూర్య) : ములుగు జిల్లా ఎస్ పి కేకాన్ సుధీర్ రామనాధ్ మేడారం గ్రామంలో నిర్మాణం జరుగుతున్న దేవాలయ పునర్నిర్మాణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ముందుగా ఎస్ పి సమ్మక్క సారలమ్మల దర్శనం అనంతరం పునర్నిర్మాణ పనుల పురోగతిని వివరంగా పరిశీలించారు. మేడారం జాతర సమయంలో భారీగా వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవాలయ ఆవరణలో భద్రతా ఏర్పాట్లు, ప్రవేశ నిష్క్రమణ మార్గాలను పోలీసింగ్ అవసరాలు అత్యవసర సేవల సమన్వయం వంటి అంశాలపై సంబంధిత అధికారులతో చర్చిం చారు. పనుల నాణ్యత నిర్మాణ వేగం భద్రతా ప్రమాణాలు అన్నిం టిని అడిగిన ఎస్ పి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తిగా సిద్ధంగా ఉండాలని సూచించారు. మేడారం జాతర సమయంలో పోలీసులు చేపట్టాల్సిన ప్రత్యేక చర్యలకు అనుగుణంగా సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ములుగు డి.ఎస్.పి రవీందర్ పస్రా సిఐ దయాకర్ సిసిఎస్ సి ఐ బండారి కుమార్ సీఐ శ్రీనివాస్ ఇతర ఎస్ ఐ లు దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

### ఓటర్లు ప్రలోభాగాలకు లొంగకూడదు

### గ్రామాల్లో కళాబృందంచే ప్రదర్శన



గోవిందరావుపేట, డిసెంబర్ 6 (మేజర్ న్యూస్ సూర్య): ఓటు హక్కు ప్రాముఖ్యత సద్వినియోగంపై గ్రామాల్లో కళాబృందలచే విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం మండలంలోని చల్వాయి గ్రామంలో జిల్లా కలెక్టర్, జిల్లా పౌర సంబంధాల అధికారి ఆదేశానుసారం తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే ఓటు హక్కు పై కళాజాత కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాకారులు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛందంగా ఓటు వేయాలని పాటల ద్వారా ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో టీం రాగుల శంకర్ సభ్యులు రాజేందర్, రహీముద్దీన్, బోడ కిషన్, గోల్కొండ నరేష్, విజయ్ కుమార్, రాము, తిరుపత పాల్గొన్నారు.

# జీవన్ గ్రీన్ హెూప్ సొసైటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి






జనగామ టౌన్ డిసెంబర్ 6మేజర్ న్యూస్ సూర్య : జనగామ లో 14వ వార్డు నిర్వహించిన అంబేద్కర్ నగర్ ప్రాంతంలో అంబేద్కర్ వర్ధంతి ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జీవన్ గ్రీన్ హెూప్ సోసైటీ ఆధ్వర్యంలో దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ సమర్ధవంతంగా నిర్వహి ంచారు. డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన సామాజిక న్యాయం, సమానత్వం, విద్యా ప్రాధాన్యతపై చూపిన మార్గదర్శక స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన మార్గం మన సమాజ అభివృద్ధికి ఎల్లప్పుడూ దిశానిర్దేశం చేస్తుందని పేర్కొన్నారు. తర తరాలకు ఆయన ఆలోచనలు ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు.కార్యక్రమంలో మల్లిగారి రాజు, మల్లేశం, సలీమ్, గణేష్, రాజేష్, భాగ్యలక్ష్మి, బింగి విజయ, సమ్మక్క, మీఘమాలా, సుజాత,వార్డ్ సభ్యులు తదితరులు ఆందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జీవన్ గ్రీన్ హెూప్ సోసైటీ దూసరి ధనలక్ష్మి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## జనగామ జిల్లా పెన్షనర్ అసోసియేషన్ సర్వసభ్య నూతన కార్యవర్గం



జనగామ టౌన్ డిసెంబర్ 6మేజర్ న్యూస్ సూర్య : జనగామ జిల్లా పెన్షనర్స్ డే అసోసియేషన్ 2025-2028 సంవత్సరాలకు గాను జనగామ జిల్లా పెన్షనర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ ఎన్నికలో జనగామ జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఏం మహేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా పి హరిబాబు. మరియు జి కృష్ణ టి మల్లికార్జున్ లక్ష్మీనారాయణ ఏ బాలకిషన్ పీహెచ్ హేమలత ఎండి అఫ్జల్ బి విద్యాసాగర్ వి నరసింహ రెడ్డి ఎండి అబ్దుల్ జబ్బార్ వి విజయ్ కుమార్ జై ఆంజనేయులు కే శోభ జి ప్రకాష్ మరియు జె రవీందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ ఎన్నికలను భువనగిరి జిల్లా అధ్యక్షులు కే మహేందర్ రెడ్డి పరిశీలకులుగా రాష్ట్ర పరిశీలకులుగా ఈశ్వరయ్య నరసింహారెడ్డి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి బిక్షపతి మాజీ రాష్ట్ర బాధ్యులు వి యాదవ రెడ్డి జనగామ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు మహబూబ్ రెడ్డి కె జగదీశ్వర చారి అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు సీనియర్ సిటిజన్ అధ్యక్షులు తీగల సిద్ధి మల్లయ్య సుమారుగా 250 పెన్షనర్స్ పాల్గొన్నారు తదుపరి పెన్షనర్స్ డే సందర్భంగా 30 మంది సీనియర్లకు జిల్లా బాడీ సన్మానం చేశారు

## విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

- అన్ని విధాల విద్యార్థినిని ఆదుకుంటామని హామీ
- ప్రధానోపాధ్యాయుడు వెంకట రాజయ్య



దంతాలపల్లి,డిసెంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని కుమ్మరికుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న అయిత వినయ్ విద్యార్థి తండ్రి అయిత వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా,అతని తల్లి మతి స్థిమితం లేక రెండు సంవత్సరాల క్రితం ఇంటి నుండి వెళ్లి పోయింది.అతనికి నాలుగు సంవత్సరాల తమ్ముడు కూడా ఉన్నాడు.వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగా లేనందున పాఠశాల ఉపాధ్యాయ బృందం రు .10 వేలు ప్రధానోపాధ్యాయుడు వెంకట రాజయ్య ఆధ్వర్యంలో శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థి చదువుకు ఏ విధమైన సహాయ సహకారాలు అందించడానికి మేమున్నామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు హర్షవర్ధన్ రెడ్డి ఉపాధ్యాయులు రమేష్,యాక మల్లయ్య, రజినీకాంత్, వెంకన్న,రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పంట నమోదు సర్వే పరిశీలన

- జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల







దంతాలపల్లి,డిసెంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య):దంతాలపల్లి మండలంలోని వేములపల్లి గ్రామంలో పంట వివరాల నమోదు సర్వేను శనివారం జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల పరిశీలించారు.రైతులతో కలిసి క్షేత్ర పర్యటన చేసి వరి వ్యర్థాలను కాల్చడం వల్ల వచ్చే నష్టాల పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యర్థాలను కాల్చడం వల్ల నేల సారవంతం తగ్గి నేలకు ఉపయోగపడే సూక్ష్మజీవులు నశించిపోయి నేల జీవ సమతుల్యత దెబ్బతింటుందని అన్నారు.వ్యర్థాలను కాల్చకుండా సూపర్ (సింగల్ సూపర్ ఫాస్పేట్) చల్లుకొని వ్యర్థాలను కలియ దున్నడం వల్ల నేల సారవంతం పెరుగుతుందని సూచించారు. అనంతరం కొనుగోలు కేంద్రం,మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను,గోదాంలోని యూరియా నిల్వలను పరిశీలించారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వాహిని, వ్యవసాయ విస్తరణ అధికారులు దీక్షిత్ కుమార్ పాల్గొన్నారు.

## ఆత్మకూరులో బాబాసాహెబ్‌కు ఘన నివాళి



ఆత్మకూరు డిసెంబరు 06, మేజర్ న్యూస్ (సూర్య): శనివారం విశ్వతేజస్సు భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ డిసెంబరు 06 రోజున మహా నిర్యాణం పురస్కరించుకొని ఆత్మకూరు మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘనమైన నివాళులు అర్పించారు .మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లు బరుపట్ల కిరిటి, పరికిరాల వాసు, మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, ఆత్మకూరు కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బయ్యు కుమారస్వామి, మండల ఉపాధ్యక్షులు వెల్దె వెంకటేశ్వర్లు, మండల యూత్ అధ్యక్షులు తనుగుల సందీప్ , జిల్లా కాంగ్రెస్ నాయకులు సంగే మహేందర్ ,సంగే రాజు ,ఆత్మకూరు పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ ,మండల ప్రచార కార్యదర్శి అలువాల రవి, జిల్లా బహుజన కెరటం జన్ను కిరణ్ కుమార్, జిఎంపిఎస్ మండల అధ్యక్షులు కాడబోయిన మొగిలి, జన్ను కోటి, మానేగాని తిరుపతి ,బగ్గి శ్రీనివాస్, నాగేల్లి స్వామి, మాజీ వార్డ్ మెంబర్ కాడబోయిన రవి ,కుక్కల రఘుపతి, రేవూరి జలంధర్ రెడ్డి ,కాడబోయిన రాజ్ కుమార్, ఉప్పుల సురేష్ ,గుర్రం శ్రీకాంత్ తదితరులు డా. అంబేద్కర్ కి పూలమాలలతొ ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం ద్వారా ఆయన సామాజిక సమానత్వం, విద్య, మరియు జాతీయ ఐక్యతకు ఆయన చేసిన అసాధారణ సేవలను మరవరాదని గుర్తుచేశారు.

# విప్లవ,వామపక్ష, ప్రజాతంత్ర అభ్యర్థులను గెలిపించండి

## - సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి



దంతాలపల్లి,డిసెంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య): ఈ నెల 11, 14,17 న జరుగుతున్న గ్రామపంచాయతీ సర్పంచి,వార్డు ఎన్నికలలో విప్లవ, వామపక్ష,ప్రజాతంత్ర వాదులను గెలిపించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు.దంతాలపల్లి మండలం పెద్దముప్పారం గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడుతూ అధికార పాలక పక్ష పార్టీలు ప్రజలను మబ్య పరుస్తూ ఇచ్చిన హామీలను విస్మరిస్తున్నారని,వాటి అమలు కోసం నిలదీయాలని అన్నారు. విచ్చల విడి మద్యం,డబ్బులు ఇతర ప్రలోభాలతో ప్రజలను తప్పుతోవ పట్టించడానికి జరుగుతున్న ఎత్తుగడలను ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమైనాయని అన్నారు. అవి అమలు చేయలేని ఆ పార్టీలు నేడు మరో సారి ఇస్తున్న హామీలను వాటిలోని వస్తవాలను ప్రజలు నిశ్చితంగా పరిశీలించాలని అన్నారు. నీతిగా, నిజాయితీగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం జీవితాలను సైతం త్యాగాలు చేస్తున్న కమ్యూనిస్టు,వామపక్ష, ప్రజాస్వామిక వాదులను సర్పంచులుగా,వార్డు మెంబర్లుగా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలదేనని అన్నారు. భారత రాజ్యాంగం స్థానిక సంస్థలకు ఇచ్చిన అధికారాలను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడే శక్తి కమ్యూనిస్టు వామపక్ష తరపున ఎన్నికల బరిలో నిలబడ్డ వారికి ఓటు ద్వారా బలాన్ని చేకూర్చాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థలను వాటి అధికారాలను ఒక పథకం ప్రకారం నిర్వీర్యం చేస్తూ ప్రజల చొరవను దెబ్బతీస్తున్న పెట్టుబడిదారుల, ధనిక వర్గాల కుట్రలను పీడిత ప్రజలు ఆలోచించాలని అన్నారు. పెత్తందారులు, అవకాశవాదులు దోపిడీదారులు ప్రజలలోని అమాయకత్వాన్ని వెనుకబాటు తనాన్ని ఆయుధంగా వాడుకొని అధికారంలోకి రావాలని చూస్తున్నా వారికి ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. తొర్రూరు డివిజన్ వ్యాప్తంగా పోటీలో ఉన్న కమ్యూనిస్టు వామపక్ష అభ్యర్థులకు ప్రత్యక్ష ప్రచారంలో పాల్గొం టామని అన్నారు.కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి, ముంజంపల్లి వీరన్న,డివిజన్ సీనియర్ నాయకుడు ఉడుగుల రాములు,రాజేశ్వర్ రెడ్డి,కొమ్మనబోయిన వెంకన్న,సెగ్గం పెద్ద యాకయ్య, ఊడుగుల మధుకర్,గంద్ర ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## అక్కంపేటలో అంబేద్కర్‌కు ఘన నివాళులు



ఆత్మకూరు డిసెంబర్ 06, మేజర్ న్యూస్ (సూర్య): శనివారం ఆత్మకూరు మండలంలోని అక్కంపేట గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు చిలువేరు రాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి గ్రామ కార్యదర్శి నాగెల్లి సంపూర్ణ , అంబేద్కర్ యూత్ అధ్యక్షులు గోవింద్ , మాజీ వైస్ ఎంపీపీ ముద్దం సాంబయ్య, డాక్టర్ బాబా సాహెబ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు, మాజి వార్డు మెంబర్లు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, యూత్ సభ్యులు గ్రామ నాయకులు తదితరులు అందరు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆత్మకూరులో కుడా ఛైర్మన్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు హెూదాలో ఇనగాల

### - ఆత్మకూరు గ్రామ పార్టీకి వడ్డేపల్లి ప్రసాద్ అధ్యక్షులుగా ఎన్నిక

### - కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే కొండంత అండ కష్టపడ్డ వారిని పదవులు వరిస్తాయి

### - కుడా ఛైర్మన్ హనుమకొండ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇనగాల వెంకటరాంరెడ్డి



ఆత్మకూరు డిసెంబర్ 06, మేజర్ న్యూస్ (సూర్య): శనివారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని గ్రామ సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పదవి ఇంతకు ముందు బయ్య కుమారస్వామి ఉండేది ఇప్పుడు వార్డు నంబర్ గా పోటిచేస్తున్నందునా ఇప్పటినుంచీ ఆత్మకూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా పద్మశాలి ముద్దు బిడ్డ సీనియర్ నాయకులు వడ్డేపల్లి ప్రసాద్ ను ఎన్నుకున్నారు . ముందుగాల హనుమకొండ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఇనగాల వెంకటరాంరెడ్డికి కార్యకర్తలంతా స్వాగతం పలికారు .ఈ కార్యక్రమంలో.మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బరుపట్ల కిరిటి, , మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, బయ్య కుమారస్వామి, మండల ఉపాధ్యక్షులు వెల్దె వెంకటేశ్వర్లు, మండల యూత్ అధ్యక్షులు తనుగుల సందీప్ , జిల్లా కాంగ్రెస్ నాయకులు సంగే మహేందర్ ,సంగే రాజు , జన్ను కోటి, మానేగాని తిరుపతి ,, నాగేల్లి స్వామి, ,కాడబోయిన రాజ్ కుమార్, ఉప్పుల సురేష్ ,గుర్రం శ్రీకాంత్ పొదిల ర్షాజు, పరికిరాల సుగ్రీవు ,కోగిల సారంగం, నాగిల్లి కిరణ్ ,ఆటో గౌని రాజు ,రాజి రెడ్డి ,జక్కుల మహేందర్ ,తిరుపతి, గుండెబోయిన శ్యామ్ ,పొగాకుల రమేష్, ప్రేమాకర్, అంజలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి నా కర్తవ్యం

### - వడ్లకొండ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి గాదె అనిల్

జనగామ టౌన్ డిసెంబర్ 06మేజర్ న్యూస్ సూర్య : జనగామ జిల్లాలో వడ్లకొండ గ్రామాభివృద్ధి నా కర్తవ్యం అని గ్రామపంచాయతీ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి అనిల్ అన్నారు. శనివారం డా బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వడ్లకొండ గ్రామ సర్పంచ్ గా అత్యధిక ఓట్లు వేసి గెలుపించగలరు అని కోరారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని, అదర్శ గ్రామంగా జిల్లాలో మొదటిగా ఉండేట్లు చూస్తానని అన్నారు. వృద్ధుల కోసం, యువతకోసం, మహిళల కోసం ప్రత్యేక కార్యాచరణ చేస్తానని అన్నారు.





# విద్యార్థులు దేశ రక్షణలో భాగస్వాములు కావాలి




జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి డిసెంబర్ 06 మేజర్ న్యూస్) : రిటైర్డ్ కెప్టెన్ డాక్టర్ లింగాల పాండు రంగారెడ్డి.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని దేశ రక్షణకు అంకితం కావాలని రిటైర్డ్ కెప్టెన్ డాక్టర్ లింగాల పాండురంగారెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. జనగామ పట్టణంలోని బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం కళాశాల ప్రిన్సిపాల్ శీకటి సునంద ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జనగామ జిల్లా దేవరుప్పల మండలం నీర్మల గ్రామానికి చెందిన రిటైర్డ్ కెప్టెన్ డాక్టర్ లింగాల పాండురంగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తు కోసం ఇంగ్లీష్ విద్యపై పట్టు సాధించి పుస్తక పఠనంపై ఆసక్తి కనబరచాలని కోరారు. విద్యార్థులు జాతీయస్థాయిలో ప్రభుత్వ ఉద్యోగాలు పొందేందుకు ఎన్డీఏ, సివిల్ సర్వీసెస్ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేందుకు మార్గాలను ఏర్పరుచుకోవాలని సూచించారు. విద్యార్థులు టీవీలు చూడడం సెల్ఫోన్ వంటి పరికరాలకు దూరంగా ఉండి చదువు పట్ల శ్రద్ధ కనబరిస్తే ఉన్నత శిఖరాలకు చేరతారన్నారు. జాతీయస్థాయి పోటీ పరీక్షలలో తెలంగాణ విద్యార్థులు ఎక్కువగా పాల్గొని తెలుగువారి సత్తా చాటాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపాల్ సునంద మాట్లాడుతూ జాతీయస్థాయిలో మిలటరీలో ఉన్నత స్థానంలో ఉద్యోగం చేసిన డాక్టర్ లింగాల పాండురంగారెడ్డి కళాశాలను సందర్శించి విద్యార్థులకు సలహాలు సూచనలు అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జనగామ జిల్లా దేవరుప్పుల మండలం నిర్మల గ్రామంలో జన్మించి మిలటరీలు సుదీర్ఘకాలం పాటు దేశ సేవకు అంకితం అయిన వ్యక్తులు తమ కళాశాలను సందర్శించడం శుభసూచకం అన్నారు. డాక్టర్ లింగాల పాండురంగ రెడ్డి తన రిటైర్మెంట్ అనంతరం కూడా ఇంటర్ విద్యా బలోపేతానికి సెంటర్ హెడ్,సెంట్రల్ ఆఫ్ తెలంగాణ మరియు మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో సమాజాభివృద్ధికి తమ సేవలను అందించడం జనగామ జిల్లాకే గర్వకారణం అన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు అధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్ పార్టీ వైపే ప్రజల చూపు

## - పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

సంగెం, డిసెంబర్ 06 (మేజర్ న్యూస్ సూర్య) : పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారని,అత్యధిక స్థానాలు బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు గెలవడం ఖాయమని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం సంగెం మండలం గవిచర్ల గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ యువ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో పల్లె ప్రగతితో గ్రామాలను అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ వైపే గ్రామీణ ప్రజలు మొగ్గు చూపుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను గడప గడపకు వెళ్లి ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ లో చేరిన వారిలో కడుదూరి శ్యామ్,రాయపురి మహేష్,వక్కల సందీప్,బేరోజు పవన్,మెరుగు సతీష్,ఎండి సోను,కడుదూరి మహేష్ లతో పాటు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గూడ సుదర్శ రెడ్డి,మాజీ సర్పంచ్ ధొనికెల శ్రీనివాస్,కడుదూరి కరుణాకర్,ఎండి గౌస్,కడుదూరి సతీష్,కడుదూరి రఘు,ఎండి అంజద్ తదితరులు పాల్గొన్నారు.





# మానవతా దృక్పథాన్ని చాటిన భారాసా జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత



నెల్లికుదురు డిసెంబర్ 6 మేజర్ న్యూస్(సూర్య) : మండలకేంద్రం నుండి మహబూబాబాద్ వెళ్తున్న బారాస జిల్లా అధ్యక్షురాలుమాజీ పార్లమెంట్ సభ్యురాలుమాలోతు కవితమార్గం మధ్యలో మండలంలోని బంజర గ్రామం వద్దశనివారం రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని గమనించిమానవతా దృక్పథంతో అంబులెన్స్ తెప్పించి,మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్ తరలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూరోడ్డుపై ప్రయాణిం చేటప్పుడు వెనుక ముందు చూసుకుని జాగ్రత్తగా ప్రయాణం చేయాలని ప్రాణం చాలా విలువైనది అన్నారు. పోయేది ఒక ప్రాణమైన ఆ ప్రాణాన్ని నమ్ముకున్న ఒక కుటుంబమే ఉంటుందని వారి గురించి కూడా ఆలోచించాలని అన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి డిసెంబర్ 06 మేజర్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనగామలోని 33/11 కెవి సబ్ స్టేషన్ ఆవరణలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఇట్టి కార్యక్రమం జనగామ జిల్లా అధ్యక్షులు నక్క సురేష్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గణేష్ డిఇ టెక్నికల్ లక్ష్మీనారాయణ రెడ్డి డిఇ ఆపరేషన్ జనగామ వేణుగోపాల్ జనగామ సబ్ డివిజనల్ ఇంజనీర్ మరియు జనగాం జిల్లా సెక్రెటరీ సంకె రవీందర్ జనగామ డివిజన్ అధ్యక్షులు కొత్త స్వామిదాస్ జనగామ డివిజన్ కార్యదర్శి మాట్ల ప్రభాకర్ అసోసియేషన్ నాయకులు మరియు ఏఈలు 327 నాయకులు బీసీ అసోసియేషన్ నాయకులు ఎస్టి అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

# హైకోర్టు జడ్జి చేతుల మీదుగా కాన్వకేషన్ సర్టిఫికెట్, మెమెంటోతో అందుకున్న యువ న్యాయవాది గాడిపల్లి గణేష్ గౌడ్



నర్సింహులపేట డిసెంబర్06 సూర్యా మేజర్ న్యూస్. ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలోని మార్వాడి శిక్ష సమితి న్యాయ కళాశాల హైదరాబాదులో శుక్రవారం రోజున నిర్వహించిన మినీ కన్వకేషన్ వేడుకలో భాగంగా తెలంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ టీ. మాధవి దేవి మరియు ఉస్మానియా విశ్వవిద్యాలయం డీన్, ఫ్యాకల్టీ ఆఫ్ లా ప్రొఫెసర్ ఎన్. వెంకటేశ్వర్లు మరియు తదితర ప్రముఖుల సమక్షంలో నర్సింహులపేట గ్రామ వాస్తవ్యులు గాడిపల్లి గణేష్ గౌడ్ లా పూర్తి చేసుకున్న సందర్భంగా వారి చేతులో మీదుగా కాన్వకేషన్ సర్టిఫికెట్, మెమెంటోతో స్వీకరించారు. ఇది న్యాయ శాస్త్ర పట్టభద్రుల జీవితంలో ఎంతో సంతోషకరమైన మరియు గర్వించదగ్గ సందర్భం అని గాడిపల్లి గణేష్ గౌడ్ తెలిపారు.

# తాత జర ఫుట్ బాల్ గుర్తుకు ఓటెయ్యరాదే



ఇనుగుర్తి, డిసెంబర్ 06, మేజర్ న్యూస్ (సూర్య): సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఇనుగుర్తి సర్పంచి అభ్యర్థి బేతమల్ల చంద్రయ్య శనివారం ఇంటింటికి తిరిగి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. రెండుసార్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోయి మంచికి చెడుకు గ్రామంలోనే అందుబాటులో ఉంటున్న తనకు ఈసారి అవకాశం ఇవ్వాలంటూ ఓ వృద్ధుడితో తాత జర ఫుట్ బాల్ కు ఓటెయ్యరాదే అంటూ అభ్యర్థించారు. ఈనెల 11న జరిగే పోలింగ్ నాడు ఓటర్లు తమ అమూల్యమైన ఓటును బేతమల్ల చంద్రయ్య ఫుట్ బాల్ గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న ఇనుగుర్తిలో అభివృద్ధి మాత్రం శూన్యమని, కనీసం ఒక లక్ష రూపాయల పనులు కూడా చేపట్టలేదని ప్రచారంలో భాగంగా ఆయన అన్నారు. సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో కుక్కల, కోతుల బెడద లేకుండా చేస్తానని, స్థానిక రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర నిధులతో మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా అన్నారు.

# అంగరంగ వైభవంగా మహా పడిపూజ మహోత్సవం

- సంకీర్తనలు భక్తుల నీరాజనాలు
- హరి హరి క్షేత్ర అర్చకులు వెంకటేశ్వర్లు గురుస్వామి పర్యవేక్షణలో
- పంచకూట శివాలయ సన్నిధానములు



ఆత్మకూర్: డిసెంబర్ 06, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండల కేంద్రంలోని పంచ కూట లింగాల శివాలయం లో హరిహర సుతుడు అయ్యప్ప స్వామి మహా పడిపూజను వేద పండితులు హరిహర క్షేత్రం ప్రధాన అర్చకులు అనంతపద్మనాభ శర్మ,అర్చకులు వెంకటేశ్వర్లు శర్మ ,సంతోష్ శర్మ గురుస్వామి వేద మంత్రోత్సరణలతో నిర్వహించారు. శనివారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని అయ్యప్ప స్వాముల బృందం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహా పడిపూజ కు ముందుగా పంచ కూట శివ లింగాల శివాలయములో పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించిన అయ్యప్ప మాల ధారణ దీక్షాపరులు, శ్రీ రుక్మిణి సత్యభామ వేణుగోపాల స్వామి దేవాలయం నుండి అయ్యప్ప మాలధారణ దీక్షాపరులు అయ్యప్ప స్వామితో నగార సంకీర్తన నిర్వహించారు. భక్తులు అడుగడుగునా మంగళహారతులు కొబ్బరికాయలు పండ్లు, మంచినీరు బిందెలతో తీసుకొని వచ్చి అయ్యప్పకు నీళ్ళారగించారు. మంగళ హారతిలిచ్చి కొబ్బరికాయలు కొట్టి తనివి తీర అయ్యప్పను వేడుకున్నారు. మేళ తాళాలు భక్తి పాటలు ఆలపిస్తూ భజనలు చేస్తూ ఎంతో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మాలధారణ దీక్షాపరులు నగార సంకీర్తనలు నిర్వహించారు. పంచ లింగాల శివాలయం కు చేరుకొని పూజలు నిర్వహించి మహా పడిపూజ కార్యక్రమాన్ని వేద పండితులు ముందుగా అయ్యప్పకు పంచామృతాలు, గంధాభిషేకం, పన్నీరు, నారికేలా, కుంకుమ, బస్పా,అభిషేకాలు, నిర్వహించారు. హనుమకొండ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, అభిషేకం నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణరతో ఆత్మకూర్ అంతా మారు మ్రోగింది స్వామియే శరణమయ్యప్ప.... శరణు శరణు అయ్యప్ప స్వామి శరణం అయ్యప్ప.. అంటూ భక్తులు అయ్యప్ప నామ స్మరణలతో భక్తులు తన్మయం చెందారు. నావ ఎక్కి పోతుంటే నావఅయ్యప్ప నావ సాగిపోతుంది అంటూ అయ్యప్ప భక్తులు పాడుతున్న పాటలకు భక్తులు పారవంశ్యంతో పులకరించిపోయారు. ఈ మహా పడిపూజలో ఆత్మకూరు మండలం తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి అయ్యప్ప మాలా ధారణ దీక్షాపరులు పడి పూజలో పాల్గొని అయ్యప్ప అనుగ్రహానికి పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు శ్రీనివాస్ రెడ్డి, రేవూరి జయపాల్ రెడ్డి, కుక్కల చంద్రమోహన్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బయ్య పైడి కళ్యాణ్, బిజెపి పరకాల నియోజకవర్గం కిసాన్ మోర్చా కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ పలకల మంజుల, టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు పాపని రవీందర్ తో పాటు గురు స్వాములు మాల ధారణ స్వాములు, ఆత్మకూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.




# ఆ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయం

## - బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రాయపురం నవ్య శ్రీ కి అత్యధిక ప్రజల మద్దతు

## - చల్లా ధర్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే





సంగెం, డిసెంబర్ 06 (మేజర్ న్యూస్ సూర్య) : వరంగల్ జిల్లా సంగెం మండలం ఆశాలపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రాయపురం నవ్యశ్రీ కార్తిక్ గ్రామప్రజల మద్దతుతో అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయమని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ధీమా వ్యక్తం చేశారు.శనివారం హనుమకొండలో మాజీ ఎమ్మెల్యే తన నివాసంలో సర్పంచ్ అభ్యర్థి నవ్యశ్రీ తో పాటు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా మాట్లాడుతూ.. ఓటమి భయంతో,ప్రజా క్షేత్రంలో ఎదుర్కొనే దమ్ములేకనే కాంగ్రెస్ నాయకుల బెదిరింపులకు పాల్పడుతున్నారని,వారి బెదిరింపులకు భయపడే వారెవరు లేరని అన్నారు.పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు పాల్గొన్నారు.

# సామాజిక అసమానతలను తొలగించడమే అంబేద్కర్‌కు ఇచ్చే నిజమైన నివాళులు

## - తహసిల్దార్ రమేష్ బాబు





నర్సింహుల పేట డిసెంబర్ 06 సూర్యా మేజర్ న్యూస్.అంబేద్కర్ అందించిన సామాజిక న్యాయ ఎజెండా కొనసాగించడమే ఆ మహనీయుడికి అందించే నిజమైన నివాళి అవుతుందని తహసీల్దార్ రమేష్ బాబు మరియు కెవిపిఎస్ జిల్లా నాయకులు మందుల యాకూబ్ అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలతోపాటు జయపురం గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం అంబేద్కర్ యువజన సంఘం, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్ ) ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ముఖ్యఅతిథిగా తహసిల్దార్ రమేష్ బాబు పాల్గొన్నారు. ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సామాజిక అసమానతలను తొలగించడమే అంబేద్కర్ ఇచ్చే నివాళులు కొనియాడారు. సభ అనంతరం విద్యార్థులకు పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ వినోద్, కుమార్, భాస్కర్, జిపిఓ బిక్షపతి, మాజీ సర్పంచ్ మందుల యాకన్న, వివిధ పార్టీల నాయకులు,గోపాల్ రెడ్డి,అశోక్ రెడ్డి,కె వి పి ఎస్ నాయకులు మందుల యాకూబ్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రామ్మూర్తి, సమర పరశురాములు, నాగరాజు,కోలా యాకయ్య,జాఫర్,రావుల శీను, చుక్క వెంకన్న, మందుల ఉప్పలయ్య, గండి శారద, ఉపాధ్యాయులు సతీష్, కైతా వీరయ్య, మందుల వెంకన్న,దారం వెంకటమల్లు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామాల అభివృద్ధి

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి
## ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్
## డీసీసీ అధ్యక్షురాలు భూక్య ఉమా మురళి నాయక్
## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం వివిధ గ్రామాలలో ఎన్నికల ప్రచారం





కేసముద్రం,డిసెంబర్ 6, మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతాయని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్,డీసీసీ అధ్యక్షురాలు భూక్య ఉమా మురళి నాయక్ అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా చేపట్టిన ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కేసముద్రం మండలంలోని అన్నారం, ధర్మారం తండ, తాల్లపూస పల్లి, గాంధీనగర్, కల్వల, సప్పిడి గుట్ట తండ, తౌర్య తండ, మహమూద్ పట్నం, భూక్యరాం తండ, వెంకటగిరి, ఇంటికన్నె, కాట్రపల్లి, భవాని గడ్డ తండ, అర్పణ పల్లి, ఉప్పరపల్లి, బిచ్చ నాయక్ తండ, రంగాపురం, సర్వాపురం, బోడమంచ తండ,బేరువాడ,మర్రి తండ, నరసింహుల గూడెం, పెనుగొండ గ్రామాలలో ఎమ్మెల్యే మురళి నాయక్,డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ లు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామాలలోని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్, డీసీసీ అధ్యక్షు రాలు ఉమా మురళి నాయక్ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషితో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించు కొని కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని అన్నారు. పార్టీకి వెన్నంటి నిలబడి ఎమ్మెల్యే ఎన్నికల్లో నా గెలుపు కోసం గ్రామ గ్రామాన తిరిగి నన్ను గెలిపించిన కాంగ్రెస్ పార్టీ నాయకుల కోసం నేను అండగా ఉండి వారి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించుకుంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అన్నారం, తాళ్ళపూస పల్లి గ్రామాలలో బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీ లో చేరిక.. ఎమ్మెల్యే మురళి నాయక్,డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ సమక్షంలో మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్ ,వార్డు సభ్యుల చేరిక..కేసముద్రం మండలం అన్నారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్, తాళ్ళపూసపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్,బీజేపీ పార్టీలు బలపరిచిన పలువురు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై శనివారం అన్నారం,తాళ్ళపూసపల్లి గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళి నాయక్,డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వారిలో ఎమ్మెల్యే మురళి నాయక్, డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ వెంట కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, జిల్లా రోడ్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి, మాజీ టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్,మాజీ ఎంపీపీ కదిర రాధిక,సురేందర్ దంపతులు,

# భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కి ఘన నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్

కొడకండ్ల,డిసెంబర్ 6మేజర్ న్యూస్ (సూర్య) శనివారం కొడకండ్ల మండల కేంద్రంలో బ్లాక్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించినారు ఈసందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ. భారతదేశానికి ఆత్మగా నిలిచిన రాజ్యాంగాన్ని అందించిన భారతరత్న బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి నివాళులు అర్పించినారు. నేడు సమాజంలో పేదలకు, బడుగు వర్గాలకు న్యాయం జరుగుతుందంటే, వారి స్వరం బలంగా వినిపిస్తుందంటే, వారు తగిన రక్షణ, గౌరవం పొందుతున్నారంటే దానికి కారణం అంబేద్కర్ రాజ్యాంగం, అణగారిన వర్గాల్లో సాంఘిక, రాజకీయ, విద్యా చైతన్యాలను రగిలించిన స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ అన్నారు. రాజ్యాంగంలో హక్కులతో పాటు బాధ్యతలనూ పాటించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాలని.కోనియాడారు పిఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ధర్మారపు బిక్షపతి, మాజీ ఎంపీటీసీ అందే యాకయ్య, టౌన్ అధ్యక్షులు మసురం రవిందర్,మాజీ ఏఎంసి డైరెక్టర్ దూలం సతీష్ - మమత, ఎస్ టి సెల్ ఉపాధ్యక్షులు రాయపురం ఉప్పలయ్య,టౌన్ యూత్ నాయకులు గఫూర్, అనిల్,కోట రాజు,నర్మెట ఉపేందర్,కోట మల్లికార్జున్, యెన్నం శ్రీనివాస్,కడారి శివ రాము లు, అందే రవి, నరసింహ, మల్లేష్, ఎల్లయ్య, సోమయ్య, రవి, సోమరములు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రాష్ట్ర ప్రభుత్వం పేరుతో మోసం చేస్తున్నారు

- బిజెపి సర్పంచ్ అభ్యర్థి తోట రేణుక సురేష్
- కత్తెర గుర్తుకు ఓటు వేసి బిజెపిని గెలిపించండి



నెల్లికుదురు డిసెంబర్ 6 మేజర్ న్యూస్(సూర్య) రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎన్నికల నేపథ్యంలో భాగంగాశనివారం మండలంలోని నైనాల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా భారతీయజనతాపార్టీ సర్పంచ్ అభ్యర్థి తోట రేణుక సురేష్ రేషన్ షాపులో బియ్యం పంపిణీ చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సన్నబియాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినట్టు కపనా కపట నాటకం ఆడుతుందని అన్నారు.100% గ్రామాభివృద్ధి కేంద్ర ప్రభుత్వం నిధులతో మాత్రమే అభివృద్ధి చెందుతుందని,చదువుకున్న విద్యావంతురాలురేణుక కత్తెర గుర్తుకు కచ్చితంగా మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తోట రమేష్, బూత్ ప్రెసిడెంట్ నిమ్మ కంటి యాకన్న, శివసాయి,గిరిశెట్టి అశోక్ , క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



కొడకండ్ల,డిసెంబర్ 6మేజర్ న్యూస్ (సూర్య) కొడకండ్ల మండలంలో బ్లాక్ చౌరస్తాలో ఏర్పాటు చేసినటువంటి అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అర్పించారు ఏబివిపి నాయకులు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండల కన్వీనర్ సున్నపోజు విశ్వాస్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి అయినటువంటి బాబా సాహెబ్అంబేద్కర్ యొక్క ప్రత్యేకతను ఈ యొక్క కార్యక్రమంలో పూర్తి స్థాయిలో వివరించినాడు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండల్ కన్వీనర్ విశ్వాస్, వైస్ కన్వినర్ స్వామి,అజయ్. వరుణ్ అభిరామ్ పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్



ఇనుగుర్తి, డిసెంబర్ 06, మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఈనెల 11న జరిగే పోలింగ్ కు సంబంధించి బ్యాలెట్ బాక్స్ లు మరియు వాటిని భద్రపరిచిన గదులను శనివారం మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ఇనుగుర్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి వాటిని పరిశీలించారు. పోలింగ్ నాడు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ఎన్నికలు పారదర్శకంగా జరిగే విధంగా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో పార్థసారథి, డిప్యూటీ తాహసిల్దార్ తరంగిణి, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు మరియు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# పరకాలను 10 ఏళ్ళు దోచుకున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**- హన్మకొండ బిజెపి జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి**
**- పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ కాళీ ప్రసాద్ రావు, డాక్టర్ సంతోష్ కుమార్**



ఆత్మకూరు డిసెంబరు 06, మేజర్ న్యూస్ (సూర్య): పరకాల నియోజకవర్గాన్ని 10 సంవత్సరాలు దోచుకున్న దొంగ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అని డాక్టర్ కాళీ ప్రసాద్ రావు, డాక్టర్ సంతోష్ కుమార్ తో కలిసి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కోలను సంతోష్ రెడ్డి మాట్లాడుతూ అన్నారు ఆత్మకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆత్మకూరు మండలంలో బిజెపి పార్టీని బదనాం చేస్తూ కొందరు నాయకుల ను డబ్బుతో కొని బిజెపి పార్టీలోని కొందరు చెల్లని ముగ్గురు బిజెపి నాయకులను బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామినేషన్ కార్యక్రమానికి పంపించి బిజెపి పార్టీపై బురద జల్లె ప్రయత్నం చేస్తున్నారని ఇప్పటికైనా చల్లా అధర్మ రెడ్డి నీ పద్ధతి మార్చుకోవాలి .రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా దేశాన్నే మూడు పదులుగా పరిపాలిస్తూ తిరుగులేని శక్తిగా ఎదిగిన భాజాపా పార్టీ ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు. టిఆర్ఎస్ పార్టీ మునిగే నావ లాంటిది మీకు మాకు పొత్తేంటి ఎందుకు దుష్ప్రచారం చేస్తున్నావు ఓడిపోయి ఇంట్లో ఉండి తప్పుడు ప్రచారాలు చేస్తూ భాజాపా పై నిందలు వేస్తే నీ బిఆర్ఎస్ పార్టీని నియోజకవర్గంలోనే కనుమరుగు చేస్తాం. రాబోయే రోజులు భారతీయ జనతా పార్టీ యే అనేది నువ్వు గుర్తుపెట్టుకోవాలి .తప్పుడు ప్రచారాలు చేసి స్థానిక ఎన్నికల్లో తప్పుడు ప్రచారం చేస్తే నిన్ను నీ బిఆర్ఎస్ పార్టీని నియోజకవర్గంలోనే భూస్థాపితం చేస్తాం .ఈ సత్తా మా భాజపా పార్టీకే ఉంది అని గుర్తుపెట్టుకో అని జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి ,మాజీ మండల అధ్యక్షులు ఇరుసడ్ల సదానందం, బలవంతుల రాజు, జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ , మాజీ జెడ్పిటిసి టింగిలికారీ సత్యనారాయణ, ఓ బి సి మండల అధ్యక్షులు అల్లి మహేందర్, బూత్ లెవెల్ అధ్యక్షులు వెళిదె అయోధ్య ,భయ్యా శ్రీనివాస్ ,మాజీ ఎంపీటీసీ భయ్యా రమ రాజు, ప్రధాన కార్యదర్శులు బయ్య పైడి ,సముద్రాల రవిందర్, తోపాటు మహిళా అధ్యక్షురాలు వేముల శ్రీలత, గుండెబోయిన రఘుపతి కుక్కల కుమారస్వామి , కుక్కల సదానందం , బూర దశరథం , పిశాల సాంబయ్య , గట్టు వేణు, పో రెడ్డి ప్రదీప్ రెడ్డి, మాచర్ల ఓమేశ్వర్, గడ్డి ఐలయ్య, పరికి రమేష్,యూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# సాయి ఈశ్వర చారి బలిదానంతోనైనా బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి

**- విశ్వబ్రాహ్మణ సంఘాల నాయకులు**

హనుమకొండ టౌన్, డిసెంబర్ 6, మేజర్ న్యూడ్ సూర్య : బీసీలకు రిజర్వేషన్లు కేటాయించకుండా అన్యాయం చేస్తున్నారనే ఆవేదనతో మనస్థాపం చెందిన విశ్వబ్రాహ్మణ ముద్దుబిడ్డ సాయి ఈశ్వరచారి ఆత్మ బలిదానం చేసుకోవడం బాధాకరమని తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర బాధ్యులు పెందోట చక్రపాణి, డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, జక్కోజు కోటేశ్వర్ రావులు ఆవేదన వ్యక్తం చేసారు.బీసీ రిజర్వేషన్ల కోసం ప్రాణత్యాగం చేసిన సాయి ఈశ్వరా చారి ఆత్మకు శాంతి చేకూరాలని శనివారం హనుమకొండ జిల్లా స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో హనుమకొండ టైలర్ స్ట్రీట్ లో సంఘ ఉపాధ్యక్షలు కొత్తగట్టు వీరబ్రహ్మాచారి అధ్యక్షతన దివంగత సాయి ఈశ్వర చారికి నివాళులు అర్పించే కార్యక్రమం నిర్వహించారు.ముందుగా నాయకులు సాయి ఈశ్వర చారి చిత్రపటానికి పూల మాలలు వేసి, మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించి నినాదాలు చేసారు. ఈ సందర్బంగా చక్రపాణి, విష్ణువర్ధన్, కోటేశ్వర్ రావు మాట్లాడుతూ నాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం విశ్వబ్రాహ్మణ ముద్దుబిడ్డ శ్రీకాంతాచారి ప్రాణ త్యాగం చేసుకోగా నేడు బీసీ రిజర్వేశన్ల కోసం మరో విశ్వబ్రాహ్మణ ముద్దు బిడ్డ సాయి ఈశ్వర చారి బలిదానం చేసుకోవడం బాధాకరమన్నారు.సాయి ఈశ్వర చారి బలిదానంతోనైనా ప్రభుత్వాలు కండ్లు తెరిచి బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేసారు.సాయి ఈశ్వరాచారి మృతికి కాంగ్రెస్, బిజెపి పార్టీలే నైతిక బాధ్యత వహించాలని,ఇది ముమ్మాటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల హత్యగానే బీసీ సమాజం పరిగణిస్తుందన్నారు.కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు. సాయి ఈశ్వరాచారి మృతితోనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగి వచ్చి బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని రాజ్యాంగం ద్వారా 9వ షెడ్యూల్లో చేర్పించి, ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదింప చేయాలన్నారు. సాయి ఈశ్వరాచారి ఆత్మ త్యాగంతోనైనా కాంగ్రెస్, బిజెపి పార్టీలలోని బీసీ నేతలంతా రాజీనామా చేయాలని కోరారు. సాయి ఈశ్వరాచారి మృతి పై అఖిలపక్ష పార్టీల వైఖరిని ప్రకటించాలన్నారు. బీసీ సమాజానికి రిజర్వేషన్లను కల్పించడం కోసం ఆత్మహుతి చేసుకున్న సాయి ఈశ్వరాచారి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయల ఎక్స్ గ్రేషియాను ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కటుకోజ్వల సత్యనారాయణ, జక్కోజు కోటేశ్వర్ రావు, స్వర్ణకార సంఘం నాయకులు, కార్యకర్తలు పానుగంటి రవీందర్, ఆసం రవి, మధు, శ్రీను, శ్రీధర్, మనోజ్ కుమార్, శ్రీనివాస్, సురేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# బాల్యవివాహాలు బాలికలు, మహిళల హింసపై అవగాహన పెంచుకోవాలి

**- ప్రధానోపాధ్యాయురాలు సునీత**



నల్లబెల్లి, డిసెంబర్ 6, మేజర్ న్యూస్ సూర్య, బాల్యవివాహాలు, బాలికలు,మహిళలపై హింసలాంటి సామాజిక సమస్యలపై ప్రతి బాలికకు స్పష్టమైన అవగాహన ఉండాలని కేజీబీవీ ప్రిన్సిపల్ కె. సునీత తెలిపారు.నల్లబెల్లి లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటిగ్రేటెడ్ చైల్డ్ ప్రొటెక్షన్ స్కీమ్లో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. బాల్యవివాహాలు, బాలికలు-మహిళలపై హింసలాంటి సామాజిక సమస్యలపై ప్రతి బాలికకు స్పష్టమైన అవగాహన ఉండాలని కేజీబీవీ ప్రిన్సిపల్ కె. సునీత సూచించారు. చిన్న వయస్సులోనే సమాచారం, అవగాహన పెరిగితే భవిష్యత్తులో తమ హక్కులను రక్షించుకునే సామర్థ్యం పెరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐసిపిఎస్ ఔట్రీచ్ పర్సన్ ఎం. శ్వేత బాల్యవివాహాల దుష్పరిణామాలు వివరించారు. విమెన్ హబ్ జెండర్ స్పెషలిస్ట్ హర్షిత మహిళలపై హింసకు వ్యతిరేకంగా చట్టపరమైన రక్షణలు, సహాయ సేవల గురించి అవగాహన కల్పించారు. సఖి సెంటర్ వర్కర్ బీ. స్వప్న సఖి కేంద్రాల సేవలు, మహిళలకు అందుబాటులో ఉన్న సహాయక వ్యవస్థల గురించి వివరించారు.ఉపాధ్యాయుల బృందం సదస్సు నిర్వహణలో భాగస్వామ్యం అవుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేసింది. విద్యార్థినులు చురుకుగా పాల్గొని ప్రశ్నలు అడిగి అవగాహన పెంపొందించుకున్నారు.

# యాదవ్ యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో బెంచీలు ఏర్పాటు



ఇనుగుర్తి, డిసెంబర్ 06, మేజర్ న్యూ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని చిన్న ముప్పారం గ్రామానికి చెందిన యాదవ్ యంగ్ స్టార్ యూత్ అధ్యక్షులు కట్ల అనిల్ ఆధ్వర్యంలో యూత్ సభ్యుల ఆర్థిక సహాయంతో సుమారు పదివేల రూపాయలతో గ్రామంలోని ప్రధాన కూడలిలో బెంచీలు ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి గ్రామానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తున్నందుకు యూత్ సభ్యులను గ్రామస్థులు అభినందించారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు ఉమేష్, రాము,అనిల్, యాకంబ్రం, ఉమేష్,మల్లయ్య, సుధాకర్, అనిల్,నరేష్,సునిల్ పాల్గొన్నారు.

# సుశీల రమేష్ సాయంత్రం వేళ ప్రచార హోరు

**- నల్లగుట్ట తండాలో మహిళలతో ప్రచారం**



నెల్లికుదురు డిసెంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని నల్లగుట్ట తండలో స్వతంత్ర అభ్యర్థి బానోత్ సుశీల రమేష్ తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఓటర్ల ను ప్రసన్నం చేసేందుకు సాయంత్రం వేళ మహిళలతో కలిసి విస్తృత ప్రచారాన్ని కొనసాగించారు.తనను భారీ మెజార్టీతో గెలిపించేందుకు లేడీస్ పర్స్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బానోత్ రమేష్,రామ్ దాన్,సురేష్, బానోతు వెంకన్న, ఉష,సరోజ,గోపీచంద్,శ్రీను,గుగులోత్ పీనా,బూరి,రమేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో ప్రతిభను కనబరుస్తున్న టిడబ్ల్యూఏహెచ్ఎస్ విద్యార్థినిలు










గూడూరు డిసెంబర్ 6 మేజర్ న్యూస్( సూర్య ) మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలోని విద్యార్థినులు కబడ్డీ షార్ట్ పుట్ క్రీడలలో జాతీయస్థాయిలో రాణిస్తున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి అమృత తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో జరిగిన కబడ్డీ పోటీలలో 9వ తరగతి చదువుతున్న కె నందిని సబ్ జూనియర్ స్థాయిలో నిజామాబాద్ నాగార్జునసాగర్లలో ప్రతిభ కనపరిచి ఎస్ జి ఎఫ్ వన్ అండర్ 14 సంవత్సరముల విభాగంలో హైదరాబాద్ లో ఆడడం జరిగిందని జాతీయస్థాయిలో సెలెక్ట్ అయి జనవరిలో జరిగే జాతీయ టీం తరపున ఆడుతుందని జాటోత్ హైమావతి ఏడవ తరగతి అండర్ 14 సంవత్సరాల విభాగంలో షార్ట్ పుట్ విభాగంలో హైదరాబాదులో ప్రతిభను కనబరిచి వాలీబాల్ పెద్దపల్లి లో జరిగిన పోటీలలో పాల్గొనడం జరిగిందని వాంకుడోత్ చైతన్య 9వ తరగతి కబడ్డీలో సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి విభాగంలోనిజామాబాద్ లో ఆడి జూనియర్ రాష్ట్ర స్థాయి నాగార్జునసాగర్ హైదరాబాదులో ఆడి మంచి ప్రతి పని కనబరిచిందని తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభను చూపారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు హాస్టల్ వార్డెన్ వరలక్ష్మి ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయురాలు జి లక్ష్మి పాఠశాల ఉపాధ్యాయ బృందం పిల్లల్ని అభినందించారు.

# సర్పంచ్ ఎన్నికల్లో స్ట్రీట్ కార్నర్ మీటింగ్లతో దూసుకెళ్తున్న బిఆర్ఎస్

## - గెలుపే లక్ష్యంగా ముందుకు, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య





లింగాలఘణపురం డిసెంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండలం అన్నీ గ్రామాల్లో స్ట్రీట్ కార్నర్ మీటింగ్లతో దూసుకెళ్తున్న బిఆర్ఎస్ సిరిపురం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ పాల్గొన్నా మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య బిఆర్ఎస్ బలపరచిన సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా కార్నర్ మీటింగ్ మాట్లడుతూ గతంలో కేసీఆర్ గారి నాయకత్వంలో మన తెలంగాణ పల్లెలు ఎంతగానో మారాయి. 'పల్లె ప్రగతి' ద్వారా గ్రామాల రూపు రేఖలు మార్చుకున్నాం. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీళు ,, ప్రతి వీధికి లైట్లు, డంపింగ్ యార్డులు, వైకుంఠధామాలు, ట్రాక్టర్లు సమకూర్చుకున్నాం. ఆ అభివృద్ధిని మన గ్రామంలో కూడా ముందుకు తీసుకెళ్లాలనేదే నా లక్ష్యం. బీఆర్ఎస్ బలపరచిన బొమ్మేళ్ల నాగులు కత్తెర గుర్తుకు ఓటేసి అధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలకు పిలుపు ఇచ్చారు. అంతరం సర్పంచ్ అభ్యర్థి బొమ్మెళ్ళ నాగులు మాట్లడుతూ నేను మీలో ఒకడిని. మీ కష్టసుఖాలు తెలిసిన వాడిని. ఈసారి సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థిగా మీ ముందుకు వచ్చాను.నన్ను గెలిపిస్తే : మన వీధుల్లో సిసి రోడ్లు, డ్రైనేజీ సమస్యలు లేకుండా చూస్తాను. ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందేలా బాధ్యత తీసుకుంటాను.యువకులకు ఆటస్థలాలు, మహిళా సంఘాలకు అండగా ఉంటాను.ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటాను. మన గ్రామం బాగుపడాలంటే, పని చేసేవాడికి పట్టం కట్టండి. కత్తెర గుర్తుపై ఓటు వేసి నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బసవగానీ శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సేవెల్లి సంపత్, మాజీ వైస్ ఎంపిపి చౌదరపల్లి శేఖర్, బసవగాని బాల మల్లేష్,వివిధ గ్రామ శాఖ అద్యక్షులు, పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# అవకాశం కల్పిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తా

## - సర్పంచ్ అభ్యర్థి వెంకటమ్మ

## - ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి



నెల్లికుదురు డిసెంబర్ 6 మేజర్ న్యూస్(సూర్య) ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలో నిమదనతుర్తి గ్రామంలోకాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బేతమల్ల వెంకటమ్మ శనివారంఇంటి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని వివరిస్తూ తనకు వచ్చిన ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని గ్రామస్తులను కోరారు.గ్రామస్తులు తనకు నమ్మకంతో అవకాశం కల్పిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని భరోసా కల్పిస్తున్నారు. వారితో కొప్పు శ్రీనివాస్, మౌలానా, కొప్పు జనార్ధన్, తదితరులు ఉన్నారు

# రాజ్యాంగ నిర్మాతను యువత ఆదర్శంగా తీసుకోవాలి

## - అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు

## - కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి



శాయంపేట,డిసెంబర్ 6, మేజర్ న్యూస్ సూర్య : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చి రెడ్డి అన్నారు. శనివారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శాయంపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి మండల నాయకులతో కలిసి పూలమాలను వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బుచ్చి రెడ్డి మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి, అసమానతలు లేని సమాజం కోసం అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిదని గుర్తు చేశారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిందం రవి, బాసని శాంత,రేణిగుంట్ల సదయ్య,రాజ్ కుమార్, మారెపల్లి కటయ్య,వరదరాజు, రాజేందర్,వలుపదాసు రాము రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలి

## - జిల్లా ఎన్నికల పరిశీలనాధికారి బాల మాయాదేవి





చెన్నారావుపేట డిసెంబర్ 6మేజర్ న్యూస్ సూర్య చేన్నారావు పేట మండలం జల్లి లో జిల్లా ఎన్నికల పరిశీలకులు బాల మాయాదేవి సందర్శించి, ఎన్నికల అధికారులకు దిశానిర్దేశం చేశారు. నామినేషన్ స్క్రూటిని పరిశీలించి, ఎన్నికల సందర్భంగా పరిశీలకులు ఎస్ ఎస్ టి బృందాలు నిర్వహిస్తున్న తనిఖీలు, వీడియో రికార్డింగ్, వాహనాల నమోదు, అనుమానాస్పద వస్తువుల స్వాధీనం, పత్రాల నిర్వహణ, పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమ నిబంధనలు మరియు మార్గ దర్శకులను అధికారులు తప్పకుండా పాటించాలని ఆమె సూచించారు. నిష్పక్షపాతంగా ఎన్నికల ప్రక్రియ యొక్క నియమ నిబంధనలు క్షుణ్ణంగా తెలుసుకుని, ఎలాంటి పక్షపాతం లేకుండా పారదర్శకంగా సేవలు అందించాలని బాల మాయాదేవి అధికారులకు సూచించారు. ఈ సందర్భనలో జిఎం ఇండస్ట్రిస్ అధికారి నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రిసైడింగ్ ఆఫీసర్లకు ట్రైనింగ్





లింగాలఘణపూర్ డిసెంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య) : మొదటి విడతలో జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి ప్రిసైడింగ్ ఆఫీసర్లకు బండ్లగూడలోని రైతు వేదికలో ట్రైనింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ భాషా షేక్ గారు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే శివశంకర్ రెడ్డి, తాసిల్దార్ పి రవీందర్, మండల పంచాయతీ అధికారి ఎన్ రఘురామకృష్ణ మరియు మాస్టర్ ట్రేట్కనర్లు పాల్గొన్నారు.

# పంచాయితీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు ఖాయం



ఇనుగుర్తి, డిసెంబర్ 06, మేజర్ న్యూస్ (సూర్య):స్థానిక సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ మరియు బీఅర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి మండలంలోని చిన్న నాగారం, చిన్న ముప్పారం, కోమటిపల్లి, ఇనుగుర్తి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దొంగ 420 హామీలతో ప్రజలను నమ్మించి మోసం చేసి ప్రభుత్వంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక విఫలమయ్యారని అన్నారు. ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ వాళ్లు వస్తె ప్రభుత్వ దొంగ హామీలను ప్రశ్నించాలని దిశానిర్దేశం చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ను నమ్మి మోసపోయిన ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెపుతారని, బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు దాదాపు ఖాయమైనట్లే అని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఎన్నికల ఇంచార్జిలు ,బీఆర్ఎస్ మండల,గ్రామ పార్టీ అధ్యక్షులు,అభ్యర్థులు,మండల పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు



భీమదేవరపల్లి, డిసెంబర్ 06(మేజర్ న్యూస్ సూర్య): డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతిని భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలిలో తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. మండల కన్వీనర్ ఎల్తూరి ప్రేమ్‌రాజ్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చేసిన సేవలు అపారమని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ అన్నారు. అంబేద్కర్ వర్ధంతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తూముల సదానందం, కండె సుధాకర్, గొర్రె థామస్, మాట్ల వెంకటస్వామి, నటుడు కనకం వెంకటేష్, వేముల జగదీష్, కండె చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి

## - సర్పంచ్ అభ్యర్థి నీలం విజయలక్ష్మి



ఆత్మకూరు డిసెంబర్ 06, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండల్ నీరుకుళ్ళ గ్రామానికి ఒకసారి సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామంలో యువతకు విద్య ఉపాధి స్కిల్ డెవలప్మెంట్ అందించేందుకు ఉచిత శిక్షణ ఇప్పిస్తానని సమస్యలను 100% శాతం పరిష్కరిస్తానని నీరుకుళ్ళ కాంగ్రెస్ అభ్యర్థి నీలం విజయలక్ష్మి పిలుపునిచ్చారు.

# మాజీ జెడ్పిటిసి ఎండి ఖాసీం ను పరామర్శించిన బారాస జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత



గూడూరు డిసెంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య ): మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల మాజీ జడ్పీటీసీ ఖాసీం మాతృ మూర్తి ఇటీవల స్వర్గస్థులవగా శనివారం రోజున బారాస జిల్లా అధ్యక్షురాలు మహబూబాబాద్ మాజీ పార్లమెంటు సభ్యురాలు మాలోత్ కవిత మండలంలోని మట్టేవాడ గ్రామంలో ఖాసీం స్వగృహంలో వారిని పరామర్శించారు ఈ కార్యక్రమంలో వారి వెంట భారాస నాయకులు పర్కాల శ్రీనివాస్ రెడ్డి ముత్యం వెంకన్న గౌడ్ పాల్గొన్నారు.

# ఘనంగా అంబెడ్కర్ మహా నిర్యాణం నివాళులు



ఆత్మకూరు డిసెంబర్ 06, మేజర్ న్యూస్ (సూర్య): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబెద్కర్ 69 వ వర్ధంతి నివాళులు మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. బాబా సాహెబ్ అంబెద్కర్ విగ్రహానికి నీరుకుళ్ళ మాజీ సర్పంచ్ ఉడుత సంగీత మహేందర్, మాజీ ఎంపీటీసీ ఆర్షం వరుణ్ గాంధీ ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నద్దునూరి రఘు ,మాల మహానాడు జిల్లా నాయకులు పసుల లక్ష్మీనారాయణ ,రెవెన్యూ ఉద్యోగులు మేడ ప్రవీణ్, వంగేటి సత్యనారాయణ ,పూలే విగ్రహాల ఉత్సవ కమిటీ అధ్యక్షులు పిట్టల రాజమౌళి, ఆత్మకూరు మండల జర్నలిస్టు లు వంగేటి ప్రభాకర్, మధుసూదన్, కాంగ్రెస్ నాయకులు ఆర్షం అశోక్ పలువురు గ్రామ ప్రజలు పూలమాలలు వేసి బాబా సాహెబ్ కు ఘన నివాళు అర్పించారు. ఈ కార్యక్రమంలో మధుకర్ ,రాజేందర్ ,సత్యనారాయణ, వంగేటి సత్యనారాయణ ,బలవంతుల రాజు, పరమయ్య, శ్రీనివాసు ,నాగరాజు ,కుమారస్వామి, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ స్వరాజ్యం మోదీతోనే సాధ్యం

## - మణిక్యపురంలో ఎగరనున్న కాషాయ జెండా

## - బ్యాట్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరు

## - బీజేపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చౌదరిపల్లి సతీష్



లింగాలఘణపురం డిసెంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య) : గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా మాణిక్యపురం బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చౌదరిపల్లి సతీష్ చేపట్టిన ఇంటింటి ప్రచారానికి ప్రజల నుండి బ్రహ్మరథం పడుతున్నారు. ఈ సందర్భంగా చౌదరిపల్లి సతీష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు నేరుగా నిధులు ఇస్తున్నది కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వమేనని



స్పష్టం చేశారు. ఉపాధి హామీ, స్వచ్ఛ భారత్, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన వంటి పథకాల ద్వారానే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. గ్రామాల అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉన్న పార్టీ బిజెపి మాత్రమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వివరిస్తూ మన ఊరి అభివృద్ధి కోసం, నిధుల సద్వినియోగం కోసం బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో భరోసా టీం,సైబర్ క్రైమ్ టీం అవగాహన సదస్సు



మహబూబాబాద్ డిసెంబర్ 06మేజర్ న్యూస్ (సూర్య) సైబర్ నేరాలు పట్ల విద్యార్థులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భరోసా ఎస్ఐ ఝాన్సీ, సైబర్ క్రైమ్ ఎస్సై కరుణాకర్ అన్నారు. శనివారం ఉమెన్ సేఫ్టీ వింగ్, జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఆదేశాల మేరకు ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, మహబూబాబాద్ నందు భరోసా టీం,సైబర్ క్రైమ్ టీం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రకరకాల పద్ధతుల్లో మాయమాటలు చెప్పి ఆఫ్లైన్లో , ఆన్లైన్లో పిల్లలను, మహిళలను మోసాలు చేస్తున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని కోరారు. ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, మహబూబాబాద్ దాదాపు 550 మంది విద్యార్థినీ విద్యార్థులకు నిత్యం మహిళలపై పిల్లలపై జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాల పట్ల మరియు ఆన్లైన్లో లైంగిక వేదింపులు పై ,సైబర్ నేరాల పట్ల విద్యార్థిని విద్యార్థులకు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అంతేకాకుండా భరోసా టీం, ఆన్లైన్ ప్లాట్‌ఫారమ్ లో జరుగుతున్న లైంగిక వేదింపులు గురించి వివరించారు. సైబర్ ఫ్రాడ్స్, డిజిటల్ అరెస్టు, లోన్ ఆప్ ఫ్రాడ్స్, సైబర్ స్టాకింగ్ , ఆన్లైన్ వివిధ రకాల సైబర్ నేరాల గురించి, ప్రస్తుతం సమాజంలో జరిగిన సైబర్ నేరాల కేసు స్టడీ లను విద్యార్థులు,సైబర్ నేరాలు పట్ల జాగ్రత్తగా ఉండాలని, సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలన్నారు. ఆపద లేదా అత్యవసర సమయంలో పోలీస్ ఎమర్జెన్సీ నెంబర్ డయల్ 100 సేవల కూడా వినియోగించుకోవాలని కోరారు. భరోసా సెంటర్ మరియు విధులు గురించి, మహిళలకు మరియు పిల్లలకు భరోసా సెంటర్ కల్పిస్తున్న సదుపాయాలు గురించి, ఫోక్స్ చట్టం గురించి మరియు కొన్ని కేస్ స్టడీ ల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాల నియత్రణ చేయుటలో భాగంగా చివరిగా విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ సుగుణ, హైస్కూల్ అధ్యాపక సిబ్బంది, భరోసా సెంటర్ కో-అర్డినటార్,కౌన్సలర్ జ్యోష్ణ,సపోర్ట్ పర్సన్స్ బెబి,రేణుక, రీసిప్షనిస్ట్ మౌనిక తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటి ప్రచారంతో దూసుకెళ్తున్న దార్న శ్రీనివాస్



భీమదేవరపల్లి, డిసెంబర్ 06(మేజర్ న్యూస్ సూర్య): గ్రామ అభివృద్ధి పట్ల కట్టుబాటుతో పనిచేస్తానని బీఆర్ఎస్ ముల్కనూరు సర్పంచ్ అభ్యర్థి దార్న శ్రీనివాస్ తెలిపారు. శనివారం గ్రామంలో చేపట్టిన ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజలను కలిసి కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ఆయన అభ్యర్థించారు. గ్రామంలో ఇంకా పరిష్కారం కావాల్సిన పలు సమస్యలు ఉన్నాయని, వాటిని అధికారులతో చర్చించి వేగంగా పరిష్కరించే దిశగా కృషి చేస్తానని చెప్పారు. రహదారి సదుపాయాల మెరుగుదల, త్రాగునీటి సమస్యలు, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి, ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీల బలోపేతం, మహిళల శ్రేయస్సు కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు శ్రీనివాస్ వెల్లడించారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిక

## - కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే



చెన్నారావుపేట డిసెంబర్ 6 మేజర్ న్యూస్ సూర్య : చెన్నారావు మండలం పాపయ్యపేట గ్రామానికి చెందిన. బి ఆర్ఎస్. పార్టీ మైనార్టీ అధ్యక్షుడు పాషా మరియు బోడ స్వామి. పార్టీకి రాజీనామా చేసి శనివారం వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.. ఈ కార్యక్రమంలో. వరంగల్ జిల్లా ఎస్టి సెల్ ఉపాధ్యక్షుడు భూక్య భాస్కర్, మండల మైనార్టీ అధ్యక్షుడు అమీర్,పాపయ్య పేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉప్పరి కొమురయ్య,సీనియర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉప్పరి వీరస్వామి, ఖాజా పాషా,బోడ బాలు నాయకులు పాల్గొన్నారు

# తమ్మడపల్లి గ్రామ ప్రజా ఆశీర్వాదంతో సర్పంచ్ బరిలో బేజాడి సిద్ధులు

## - రాజకీయాలకతీతంగా ఆదరిస్తున్న వైనం
## - మహిళా, యువత ,రైతు, సబ్బండ వర్గాల ప్రజా మద్దతు ఆయన సొంతం
## - ఆదరిస్తు ఆశీర్వదిస్తున్న తమ్మడపల్లి తల్లులు

బచ్చన్నపేట డిసెంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య) : బచ్చన్నపేట మండలంలోని తమ్మడపల్లి గ్రామానికి ప్రత్యేకమైన విశిష్ట రాజకీయ చరిత్ర కలిగి ఉంది. ఇక్కడి రాజకీయాలు కుల మతాలకతీతంగా అందరికీ అందుబాటులో ఉంటూ తలలో నాలుకల ఉండే నాయకుడిని ఎన్నుకోవడం ఈ గ్రామం యొక్క అనవాయితీ ప్రజా సేవలో ముందు వరుసలో ఉండే బేజాడి సిద్ధులు సర్పంచ్ గా మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకొనున్నారు. ఊరే తన కుటుంబంగా గడిచిన 30 సంవత్సరాల నుండి నిస్వార్థ సేవను అందిస్తున్న గ్రామ సేవకుడు, సైనికుడు బేజాడి సిద్ధులు. గడిచిన 30 సంవత్సరాల నుండి అనేక సేవా కార్యక్రమాలతో పాటు అభివృద్ధి, సాంస్కృతిక ఆధ్యాత్మిక కార్యక్రమాలతో బచ్చన్నపేట మండలంలోనే తమ్మడపల్లి గ్రామాన్ని ఉన్నతస్థాయికి తీసుకురావడం ద్వారా బేజాడి సిద్దులుకు ప్రత్యేక గుర్తింపు జనగామ జిల్లా వ్యాప్తంగా కలదు. బడికిపోయే బాలుడు నుండి వందఏళ్ల పెద్ద మనుషుల వరకు ప్రతి ఒక్కరూ పలకరించే మృదుస్వభావి, ఆపద వస్తే అర్ధరాత్రి అపరాత్రి అనకుండా ఇంటి పెద్ద కొడుకుల ఆదుకునే వైనం ఊరందరితో మిత్రుత్వం తప్ప శత్రుత్వం ఎరగని వ్యక్తి బేజాడి సిద్ధులు గడిచిన 10,12 సంవత్సరాల నుండి ఎంత కష్టమైన రాత్రి అనక పగలనక కష్టపడి కష్టజీవులు తమ్మడపల్లి గ్రామ రైతులకు భగీరథ నీళ్లు అందించి అండగా నిలబడ్డ ఊరు బిడ్డ బేజాడి సిద్ధులు గ్రామంలో గ్రామ పంచాయతీ నూతన భవనం దగ్గర నుండి మొదలుకొని వాడవాడకు సిసి రోడ్లు, వాటర్ ట్యాంకులు, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు, ఉపాధి హామి పథకం ద్వారా వేయించిన మట్టి రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ నిర్మాణంలో ప్రత్యేక శ్రద్ధ వహించి గ్రామాన్ని అభివృద్ధి చేసిన ప్రజాసేవకుడు బేజాడి సిద్ధులు ఊరికి గ్రామానికి పూర్వ వైభవం రావాలంటే గ్రామ ప్రజలందరూ మరొక్కసారి నన్ను ఆశీర్వదించాలని ఊరిని ఒక కుటుంబంల కలిసి మెలిసి కష్టాలు తీర్చుకునే విధంగా సుఖసంతోషాలతో నివసించే విధంగా యువకులు, వృద్ధులు, రైతులు అన్ని వృత్తుల వారు అభివృద్ధి చెందడానికి తన వంతు ఆసరగా ఉంటూ ముందుకు నడిపిస్తానని తన జీవితం మొత్తం ప్రజా సేవకే గ్రామ అభివృద్ధికే గ్రామ ప్రజలకే అంకితమని గ్రామంలో ఉన్న అనేక చిన్నా, పెద్ద సమస్యలు అన్నింటిని పరిష్కరించి ప్రజలందరికీ అండగా ఉంటానని ఆశీర్వదించాలని కోరారు.



# జనగామలో ఈశ్వర చారికి శ్రద్ధాంజలి



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి డిసెంబర్ 06 మేజర్ న్యూస్): బీసీ బిడ్డ స్వర్ణకార సంఘం నాయకుడు, అనుముల సాయి ఈశ్వరచారి, బీసీల 42% రిజర్వేషన్ల అమలు కోసం హైదరాబాదులో ఆత్మహత్య చేసుకున్న సందర్భంగా జనగామ జిల్లా విశ్వబ్రాహ్మణ, జనగామ పట్టణ స్వర్ణకార సంఘాల ఆధ్వర్యంలో షాపులు బంద్ పాటించి శ్రద్ధాంజలి గటించి నిరసన కార్యక్రమాలు చేయడం జరిగింది

# పల్లెల్లో ప్రచారం షురూ

- ముగిసిన ఉపసంహరణలు
- 46 మంది సర్పంచ్ అభ్యర్థులు రంగంలో
- 127 వార్డులకు పోటీ
- రెండు గ్రామాల్లో సర్పంచ్ పదవులు ఏకగ్రీవం
- 39 వార్డులు ఏకగ్రీవం



దంతాలపల్లి డిసెంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య): గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా మండలంలోని గ్రామాల్లో ఎన్నికల సందడి రాజుకుంది.రెండవ విడుదల జరిగే ఎన్నికల్లో మండలంలోని 18 గ్రామ పంచాయతీలు 166 వార్డు స్థానాలు ఉన్నాయి. నామినేషన్ల ఘట్టం ముగిసి శనివారం ఉపసంహరణ కూడా జరిగాయి. దీంతో బరిలో ఉన్న అభ్యర్థుల జాబితాను అధికారులు అధికారికంగా ప్రకటించారు. ప్రధానంగా కాంగ్రెస్ బిఆర్ఎస్ పోటీ పడుతున్నాయి. అక్కడక్కడ బిజెపి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ బరిలో ఉన్నది.

దంతాలపల్లి మండలంలోని 16 గ్రామపంచాయతీలు 127 వార్డులకు ఈనెల 14న పోలింగ్ జరగనుంది. ఎన్నికల బరిలో ఉన్న సర్పంచ్,వార్డు సభ్యుల అభ్యర్థులకు రాష్ట్ర ఎన్నికల సంఘం గుర్తించిన గుర్తులను అధికారులు కేటాయించారు. ఈ గుర్తులతోనే అభ్యర్థులు ఆదివారం నుండి ప్రచార బరిలో దిగారు. కాగా సర్పంచ్ పదవుల కోసం నామినేషన్ల పరిశీలన పూర్తి కావడంతో తుది పోటీ అభ్యర్థుల జాబితా విడుదలైంది.ఎన్నికల సంఘం సమాచారం ప్రకారం రెండు గ్రామాల్లో సర్పంచ్ పదవులు ఏకగ్రీవం అయ్యాయి. నామినేషన్లు చెల్లని గ్రామాలు ఏమీ లేకపోవడంతో మిగిలిన 16 గ్రామాల సర్పంచ్ స్థానాలకు పోలింగ్ జరగనుంది.మండల వ్యాప్తంగా 46 మంది అభ్యర్థులు సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్నారు.

గ్రామాల వారిగా చూస్తే

ఏకగ్రీవాలకు చూసినప్పుడు లక్ష్మీపురం,దొనకొండ సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికగాక 40 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం పోలింగ్కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.విత్ డ్రాలకు అవకాశం కల్పించడంతో పొత్తులు కుదరడంతో పాటు ఎన్నికల్లో గెలుపోటములు పార్టీల మద్దతు..ఇలా పలు సమీకరణలతో నామినేషన్లు వేసిన ఆశావహులు భారీగానే తమ నామినేషన్ల పత్రాలను వెనక్కి తీసుకున్నారు. దీంతో అధికారులు ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులతో కూడిన జాబితాలను విడుదల చేశారు.

నేటితో ఊపందుకోనున్న ప్రచారం

ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులకు గుర్తులు ఖరారు కావడంతో రెండవ విడత ఎన్నికలు జరిగే దంతాలపల్లి మండలంలోని 16 గ్రామపంచాయతీలో ఆదివారం నుంచి ప్రచారం ఊపందుకొనుంది. ఇప్పటికే ఆయా పార్టీల మద్దతు ఇవ్వగా గుర్తులతో కూడిన పత్రాలను ముద్రించి ఇంటింటికి తిరగనున్నారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లకు సైతం ఇప్పటికే ఫోన్ల ద్వారా అభ్యర్థులు సంప్రదించారు.ఇక పల్లెల్లో ప్రచార హోరు కొనసాగనున్నది. డిసెంబర్ 14న రెండవ విడత ఎన్నికలు జరగనున్నాయి.



# విశ్వకర్మ ముద్దుబిడ్డ బలిదానం





జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి డిసెంబర్ 06 మేజర్ న్యూస్): బిసి హక్కుల కోసం 42% రిజర్వేషన్ కోసం విశ్వకర్మ ముద్దుబిడ్డ అనుమల సాయి ఈశ్వర్ చారి చనిపోయాడు అన్ని ఆత్మకు శాంతి చేకూరాలని అలాగే వాళ్ళ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ అంతిమ యాత్రలో పాల్గొనడం జరిగింది అఖిలభారత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కవులే జగన్నాధం దరువు అంజన్న రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు మద్దోజు .గంగాభవాని . పట్నాల సావిత్రి దిగోజు శ్రీలక్ష్మి పాల్గొన్నారు

## గుడుంబా పై ఉక్కుపాదం మోపిన సిఐ





గూడూరు డిసెంబర్ 6 మేజర్ న్యూస్( సూర్య): స్థానిక ఎన్నికల నేపథ్యంలో మండలంలోని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ సూర్యప్రకాష్ గుడుంబా పై ఉక్కు పాదాన్ని మోపారు శనివారం రోజున మండలంలోని గుండెంగా తేజావత్ రామ్ సింగ్ తండా గన్యాచక్రు తండాలలో శనివారం రోజున గూడూరు పోలీస్ వారి ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించి. ఆ గ్రామాలలో అక్రమంగా నిల్వచేసిన గుడుంబా తయారీకి ఉపయోగించే బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు ఈ సందర్భంగా సిఐ సూర్యప్రకాష్ మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై గిరిధర్ రెడ్డి పోలీస్ సిబ్బందిపాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన సిపిఐ కాంగ్రెస్ నాయకులు



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి డిసెంబర్ 06 మేజర్ న్యూస్): జనగామ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో పల్లా రాజేశ్వర్ రెడ్డి సమక్షంలో నర్మెట మండలం కన్నెబోయిన గూడెం గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ లో చేరిన కన్నెబోయిన గూడెం సిపిఐ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాటబోయిన కృష్ణమూర్తి కాంగ్రెస్ పార్టీ బీసీ యువ నాయకులు రాజబోయిన రమేష్ . కాంగ్రేస్ పార్టీ ముదిరాజ్ నాయకులు కాటబోయిన సిద్దులు ,రాజబోయిన శ్రీశైలం.డిండిగాల మల్లయ్య. పండుగ లింగం.తదితరులు పార్టీలో చేరారు

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



పరకాల డిసెంబర్ 6, మేజర్ న్యూస్ సూర్య : భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం స్థానిక పరకాల పట్టణంలోని సి ఎస్ ఐ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మడికొండ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. డాక్టర్. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగురి బిక్షపతి, ఏఎంసి ఛైర్మెన్ చందుపట్ల రాజిరెడ్డి, ఆలయ కమిటీ ఛైర్మెన్ కొలుగురి రాజేశ్వర్ రావు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ సోద అనితా రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్,టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ వైస్-చైర్మన్ డాక్టర్. మడికొండ శ్రీను, మాజీ ఎంపీపీ లు పావుశెట్టి సుకన్య వెంకటేశ్వర్లు, పాడి కల్పనా ప్రతాప్ రెడ్డి, ఏ జి పి మెరుగు శ్రీనివాస్, సమన్వయ కమిటీ సభ్యులు చిన్నాల గోనాథ్, మడికొండ సంపత్ కుమార్, మార్క రఘుపతి, మెరుగు శ్రీశైలం, నాయకులు బొచ్చు భాస్కర్, పాలకుర్తి శ్రీను, ఎండీ. అలీ, బొచ్చు రవి, గొట్టె రమేష్, గూడెల్లి సదన్, గోవిందు సురేష్, బొచ్చు జెమిని, దేవు శ్రీను, నిడిగొట్టి శంకర్, ఒంటెరు వరుణ్, దుప్పటి బాబురావు, బొచ్చు జితేందర్, ఒంటెరు రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.